

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 24 ఆగస్టు 2025

పేజీలు 15




మైలారి శ్రీకాంత్

# డీఎస్సీలో మెరిసిన ఆణిముత్యాలు

- ఎస్ఏపిఈ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన రాయి సాయి కోటియాదవ్
- ఎస్ఏ తెలుగులో మొదటి ర్యాంకు సాధించిన శ్రీకాంత్
- సత్తా చాటిన చిట్టమూరు మండల వాసులు

**చిట్టమూరు మేజర్ న్యూస్** శనివారం విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో చిట్టమూరు మండలం కోగిలి గొల్లపాలెంకు చెందిన రాయి సాయి కోటి యాదవ్ ఎస్ఏపిఈ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా,ఎల్లసిరి దళితవాడకు చెందిన మైలారి శ్రీకాంత్ ఎస్ఏ తెలుగులో మొదటి ర్యాంకు సాధించారు.సాయి కోటి 93 మార్కులు,శ్రీకాంత్ 91 అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు. 2లో..






## నేడు జరగనున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలు

హాజరుకానున్న 1450 అభ్యర్థులు

జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు

4లో

## హాథిరాంజీ మఠంను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రభుత్వము దేవాలయాలకు, మఠాలకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని,గాంధీ రోడ్ లోని హాథిరాంజీ మఠం భవనంను పూర్తిగా కూల్చి వేస్తామన్నది, అపోహ అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.. శనివారం స్థానిక గాంధీ రోడ్ లోని హాథిరాంజీ మఠం భవనంను తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య లతో కలిసి పరిశీలించారు జిల్లా కలెక్టర్..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హాథిరాంజీ మఠం 120 సంవత్సరాలు చరిత్ర కలిగిందని తెలిపారు.



మఠం నందు హాజీరాంజి భక్తులు, స్వామీజీలు, సాధువులు, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇక్కడ అన్నదాన కార్యక్రమాలు కూడా జరిగేవని తెలిపారు. కాలక్రమేని మఠం రీజనల్ ఎండోమెంట్ మిగతా 5లో..

## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు



- 26 ఎర్రచందనం దుంగలు, ఒక కారు స్వాధీనం
- బాడుగకు కార్లు ఇచ్చే వారికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ హెచ్చరిక

వివరాలు 8లో..

## తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల హింసపై జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు

6 వారల లోపల దర్యాప్తు నివేదిక సమర్పించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ డీజీపీకి ఆదేశం

8లో..

ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు లేకపోవడం గమనార్హం ఎంపీ గురుమూర్తి..






## డీఎస్సీలో మెరిసిన ఆణిముత్యాలు

మొదటిపేజీ తరువాయి

చిట్టమూరు మండలం కోగిలి గొల్ల పాలెంకు చెందిన రాయి కిష్టయ్య, సుజాత దంపతులది వ్యవసాయ కుటుంబం.వీరికి ఇద్దరు కుమార్తెలు కొడుకు సాయి కోటిలు ఉన్నారు. సాయి కోటి 7వతరగతి వరకు కోగిలి ప్రాథమికోన్నత పాఠశాలలో,8వ తరగతి అరవ పాలెం,9,10 తరగతులు మల్లాంలో ఇంటర్, డిగ్రీ బిఎస్సిలు నెల్లూరులోని ప్రైవేటు కళాశాలలో విద్యనభ్య సించారు. పది, ఇంటర్ ఫలితాల్లో సైతం మంచి మార్కులు సాధించాడు.ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న సాయి కోటి బీఎస్సీ పూర్తి చేశాడు. అనంతరం ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో 93 అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన సాయి కోటి యాదవ్ ను ఉపాధ్యాయులు, స్థానికులు, స్నేహితులు, బంధువులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల ప్రాంతమైన చిట్టమూరు మండలం కోగిలి గొల్లపాలెంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన సాయి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

### ఎస్ఏ తెలుగులో సత్తా చాటిన శ్రీకాంత్

డీఎస్సీ ఫలితాల్లో ఎస్ఏ తెలుగు విభాగంలో చిట్టమూరు మండలం ఎల్లసిరి దళితవాడకు చెందిన మైలారి శ్రీకాంత్ 91 మార్కులతో మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటాడు.మైలారి పెంచలయ్య, రత్నమ్మ దంపతులకు కుమారుడు, కూతురు ఉన్నారు.స్థానికంగా ప్రాథమిక విద్యను అభ్యసించిన శ్రీకాంత్ ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో ఉంటూ ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలన్న సంకల్పంతో తల్లిదండ్రుల కష్టం తెలిసిన కొడుకుగా ఒకటో తరగతి నుండి అన్ని తరగతుల్లో మంచి మార్కులతో ముందుండి,డీఎస్సీలో పరీక్షల్లో 91 మార్కులతో సత్తా చాటాడు. సామాన్య వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన శ్రీకాంత్ 91 అత్యధిక మార్కులు సాధించడంపై స్థానికులు, బంధువులు,స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు 16 మంది ఎంపిక

**– జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు 16 మంది ఎంపిక క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్ తెలిపారు. శనివారం పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ బాలికల జట్టు విభాగం పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి వివిధ పాఠ శాలల నుండి కళాశాల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 16 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్ తెలిపారు.ఈ పోటీలలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులు ఈ నెల 30, 31 వ తేదీ న పల్నాడు జిల్లా సత్తెనపల్లి లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిత్తూరు నగర 40.41వ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ చందు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే క్రీడాకారులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడంతో డీఎస్సీలో కూడా క్రీడా కోట కింద ఉద్యోగ అర్హత సాధించారని తెలిపారు. గెలుపు ఓటములను సహజమైన తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు దేవా, బాబు, లోకేష్ పాల్గొన్నారు.

## ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని ఒకరు మృతి



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దొరవారిసత్రం మండల పరిధిలోని ఏకొల్లు గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి బందిలి గురవయ్య(37) శనివారం రైలు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల మేరకు ఏకొల్లు గ్రామానికి చెందిన గురవయ్య దక్షిణ మధ్య రైల్వే శాఖలో నాలుగవ తరగతి ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. డ్యూటీ నిమిత్తం ఆ గ్రామం నుండి సకాలంలో వెళ్లలేక జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న దొరవారిసత్రంలో కాపురం ఉంటున్నాడు. శనివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు పూలతోట రైల్వే గేటు సమీపంలో రైల్వే ట్రాక్ దాటుతుండగా చెన్నై వైపు వెళుతున్న జి టి ఎక్స్ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సమాచారాన్ని ట్రైన్ డ్రైవర్ ఓవ్యక్తి రైలు కింద మృతి చెందాడని సమాచారాన్ని దొరవారిసత్రం రైల్వే స్టేషన్ కు సమాచారం ఇవ్వడం జరిగింది.దీంతో ఆ ప్రదేశంలో చనిపోయిన వ్యక్తి మృతదేహం ఏకొల్లు గ్రామానికి చెందిన బందిలి గురవయ్యగా గుర్తించి సమాచారాన్ని వారి కుటుంబీకులకు తెలియజేశారు. ఈ సంఘటనపై సూళ్లూరుపేట జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషాద సంఘటనతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



## విద్యార్థుల ప్రతిభకు పురస్కార అవార్డు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రతిభ ధ్రువపత్రాలు అందించారు. మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ బత్తలాపురం కు చెందిన భవ్య శ్రీ ,రెడ్డి రానులు 2024 /25 సంవత్సరంలో పదవ తరగతి నందు మదనపల్లి గురుకుల పాఠశాల నందు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థకు సంబంధించి క్రెడిట్ యాక్సిస్ ఇండియన్ ఫౌండేషన్ తరపున విద్యాసంస్థలో అధిక మార్కులతో ప్రభుత్వ పాఠశాల నందు చదివి ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి 10000 చొప్పున ప్రతిభ పురస్కారం తోపాటు ప్రశంసా పత్రాలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ తరఫున డివిజనల్ మేనేజర్ జగదీష్, ఏరియా మేనేజర్ హనుమంతయ్య ,సుంకన్న, బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అట్రాసిటి కేసును అవహేళన చేస్తున్నారు.. ఆవల ప్రసాద్‌రావు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** రాజ్యాంగం ద్వార దళితులకు లభించిన మహత్తరమైన ఆయుదం లాంటి అట్రాసిటి కేసును అగ్రవర్ణాల చేతికి ఆయుధంగా మార్చడానికి వీలు లేదు అని దళిత ఐక్యవేదిక నాయకుడు ఆవుల ప్రసాద్ రావు తీవ్రంగా మండి పడ్డారు. అగ్రవర్ణాలకు చెందిన రాజకీయ నాయుకులు దళితుల ను వారి అవసారల కోసం కూరలో కరివే పాకులా వాడుకుని అవసరం తీరాక వదిలి వేయడం తెలిసిందే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే సహకారంతో ఇసనాక హర్షవర్దన్ రెడ్డి ఆలయ చైర్మెన్ పదవి కోసం అర్వ భూమి చంద్రశేఖర్ రెడ్డిని అడ్డు తొలిగించుకునేందుకు దళితుడు చేత అట్రాసిటి కేసు పెట్టించి ఆ కేసును చూపించి మంత్రుల సహకారంతో హడా వడిగా ఛైర్మెన్ భాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే ఆ. యన పైన పెట్టిన కేసు కూడ తప్పి పోయింది. మరి ఎవరి వల్ల అగ్రవర్ణాలు లబ్ది పొందాలని చూస్తున్నారు అన్న విషయం దళిత జాతి అర్థం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15 తేదీన అదే అర్వ భూమి చంద్ర శేఖర్ రెడ్డి శ్రీ చెంగాళ్ళమ్మ ఆలయానికి వస్తున్నారన్న విషయాన్ని తెలుసు కుని ప్రస్తుతం అధికారంలో ఉన్న అదే సామాజిక వర్గానికి చెందిన నాయుకుడు వేట మొదలు పెట్టి దళిత కులానికి చెందిన వ్యక్తి చేత అట్రాసిటి కేసు పెట్టించారని తెలిసిందని అన్నారు. ఈ లాంటి తప్పుడు కేసుల వల్ల దళితులు అట్రా సిటి కేసును అవ హేళన చేయరాదని అన్నారు. యస్ సి నియోజిక వర్గంలో యస్ సిలకు న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు... ఇక నైనా అగ్రవర్ణాలకు అమ్ముడు పోకుండా తోటి కులస్తులకు తోడుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు.

## డీఎస్సీ రాష్ట్ర స్థాయిలో లావణ్య ప్రతిభ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో పెద్దపంజాణి మండలం శంకర్రాయలపేటకు చెందిన లావణ్య రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. శంకర్రాయలపేట గ్రామానికి చెందిన యం.శంకరప్ప కుమార్తె లావణ్య బీసీ ఏ కేటగిరీలో జిల్లా స్థాయి స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 5 వ ర్యాంకు , టీజీటీ విభాగంలో రాష్ట్రంలో 6వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లావణ్యను తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలియజేస్తూ స్థానిక మల్లప్ప కొండపై శనివారం నాడు కుప్పం రోసా మిస్టికా ఇండో జర్మన్ స్కూల్ వారు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ చెట్లు నాటడం జరిగింది. రోసా మిస్టికా వ్యవస్థాపకురాలు రూబీ యగ్నస్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం భూమిపై ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యతని దానిని విస్మరించి పర్యావరణాన్ని నాశనం చేస్తే మనల్ని మనం నాశనం చేసుకోవడమేనన్నారు. ఈ విషయాన్ని బాల్య దశలో నుంచి మనకి మన ఉపాధ్యాయులు గాని తల్లిదండ్రులు గాని నేర్పిస్తూ వస్తున్నారని కానీ ఈ ఆధునిక కాలంలో అనేక పరిశ్రమలు రావడం కాలుష్యం పెరగడం పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయని వీటన్నిటిని కూడా అరికట్టడానికి చెట్లు నాటడం ముఖ్యమనిన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో పాఠశాల తరఫున ట్రేకింగ్ నిర్వహిస్తూ దాని ద్వారా అడవుల పెంపకం పై అవగాహన కల్పిస్తూ మల్లప్ప కొండపైన చెట్లు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర మొదలియార్ సంఘ కార్పొరేషన్ అధ్యక్షులుగా త్యాగరాజన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు రాష్ట్ర మొదలియార్ సంఘ కార్పొరేషన్ అధ్యక్షులుగా త్యాగరాజన్‌ను శనివారం నియమించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ అధ్యక్షులుగా నియమితులైన త్యాగరాజన్‌ను చిత్తూరు పట్టణ మహిళా నాయకురాళ్లు ఘనంగా సన్మానం చేసి కేక్ కట్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, వాణిజ్య విభాగ మాజీ అధ్యక్షులు గిరినాయుడు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అరుణ, చిత్తూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ జమున, దుర్గ శ్రీ, బుజ్జి రావు, అనిత, సుభాషిణి, విజయ, పద్మా, వనజ, కవిత, దేవి, పుష్ప, భవ్య, రమేషా తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్**
పూతలపట్టు మండలం బంధార్లపల్లి సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. స్థానికులు వివరాలు మేరకు ట్రైన్ నుంచి అదుపుతప్పి వ్యక్తి కింద పడి మృతి చెందినట్లు చెపుతున్నారు ఈ సంఘటనపై పూతలపట్టు సీఐ కృష్ణమోహన్, రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే విచారిస్తున్నట్లు తెలిపారు. దీనిపై వివరాలు తెలియాల్సి ఉంది.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం - 2025



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం – 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైనూ బప్పు అబ్జర్వేటరీ (విబిఓ), కవలూరు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ కి చెందిన డాక్టర్ గౌరవ్ బెనర్జీ, పీహెచ్.డి., హాజరై "ఫ్రమ్ ఏ ఫిషింగ్ విలేజ్ టు మూన్ మార్స్ ఇండియాస్ జర్నీ టు స్పేస్" అనే అంశంపై విశిష్టమైన ప్రసంగాన్ని అందించారు. డాక్టర్ గౌరవ్ బెనర్జీ ప్రసంగం అత్యంత ప్రేరణాత్మకంగా సాగింది. ఆయన భారత అంతరిక్ష యాత్రను, ఒక చిన్న మత్స్యకార గ్రామం నుంచి మొదలుకొని చంద్రుడు, మంగళ గ్రహాల వరకు తీసుకువెళ్లిన ప్రయాణాన్ని ఆవిష్కరించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి నారా లోకేశ్ వజ్రపాత్ యాప్ గురించి ట్వీట్ చేస్తూ, ఈ యాప్ వలన మెరుపు పిడుగులు పడకముందే సమాచారం అందుతుందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విషయం గురించి విభాగాధిపతి డాక్టర్ జి.ఎన్. కొడందరామయ్య సభలో ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల బృందం రాష్ట్రానికి గర్వకారణమైందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ కె. రసాదురై (ప్రొఫెసర్, ఈసీఈ) సమన్వయం చేయగా, డాక్టర్ పి. అజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ సంతోష్ బి. పంజగల్, డాక్టర్ ఎం.ఎల్. లక్ష్మీపతి వంటి సమన్వయకర్తలు నిర్వహణలో భాగస్వామ్యం అయ్యారు.

## కోట గ్రామపంచాయతీలో పారిశుద్ధ పనులు పరిశీలించిన డీఎల్డీఓ



**కోట, మేజర్న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రోగ్రామ్ మేరకు కోట మేజర్ పంచాయతీ నందు పారిశుద్ధ్యం పనులను శనివారం డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ పరిశీలించి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్కి పలు సూచనలు చేశారు. కోట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద నుంచి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించ బడినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణు కోట గ్రామపంచాయతీ కార్యదర్శిరాజశేఖర్, గ్రామ సచివాల సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్



**కోట, మేజర్న్యూస్:** మండలంలోని విద్యానగర్ లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరబాద్ బోర్స్ ఏవికె టెక్ సొల్యూషన్స్ పీల్డ్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఈ కళాశాలలో బిటెక్ ఆఖరి సంవత్సరం చదువుచున్న సీయస్ సీ, విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎంపికల నిర్వహకు బృందం హేమబిందు, కళాశాలకు విచ్చేసి వారి కంపనీలో విద్యారులకి వివరించారు. వీరు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను బట్టి నేతనం లభిస్తుందని పేర్కొన్నారు. 232 మందికి ఈ ఎంపికకలలో మొదటగా రాత పరీక్షి నిర్వహించారు, కళాశాల క్యాంపస్ సెలక్షన్స్ అధికారి డా. కిసొందర్ తెలిపారు. ఫైనల్ రౌండ్లో ఎంపికైన వారికి ఆకర్షనీయ:వార్షిక వేతనం ఇస్తారని కడా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. వి.విజయకుమార్ రెడ్డి, సీయస్ సి హెచ్ ఓ డి డా. రాజశేకర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాకాడులో ప్రకాశం పంతులు జయంతి



**వాకాడు, మేజర్న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలు వేసి జయంతి వేడుకలును అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ 1872 ఆగస్టు 23 వ తారీఖున ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు జన్మించారన్నారు, స్వాతంత్ర సమరయోధుడు, తెలుగు బిడ్డగా దేశమంతటా స్ఫూర్తిదాయకమని అన్నారు, ఆంధ్ర రాష్ట్రం మొదటి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పనిచేశారన్నారు, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ వేడుకల్లో డిప్యూటీ తాసిల్దార్ రఫీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వోలు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ కి 10 సెంట్లు భూమిని మంజూరు చేసిన ఆర్డిఓ



**సూళ్లూరుపేట : మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటికి సంబందించి డంపింగ్ యార్డ్ కోసం సూళ్లూరుపేట మండల కేంద్రంలోని కొన్నంభట్టు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబరు 131 లో ఉన్న 10 ఎకరాలు బీడు భూమి కోసం సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె చిన్నయ్య స్థానిక రెవిన్యూ అధికారికి అర్జీ సమర్పించారు. ఇందులో భాగంగా శనివారం రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి అధికారికంగా డంపింగ్ యార్డ్ కి 10 ఎకరాల భూమిని మంజూరు చేస్తూ పొజిషన్ సర్టిఫికేట్ ను మున్సిపల్ కమీషనర్ కి అందజేయడం జరిగింది : వీరితో పాటుగా సూళ్లూరుపేట తహాసిల్దార్ పెల్లూరు గోపి నా ద్ రెడ్డి 'యం పిడిఓ మురళి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆగి ఉన్న లారీని ఢీ కొన్న ఆటో



**పెళ్లకూరు మేజర్న్యూస్ :** నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి అక్కగారిపేట వద్ద త్రుటిలో తప్పిన ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు నాయుడుపేట నుండి శ్రీ కాళహస్తి వైపు వెళ్తన్న ఆటో అక్కగారిపేట వద్ద సర్వీస్ రోడ్డులో ఆగి ఉన్న లారిని ఢీ కొంది. దీంతో ఆటో డ్రైవర్కు తీవ్ర గాయాలు కావడంతో హైవే అంబులెన్సు సహాయంతో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ ప్రాణపాయం నుండి బయట పడడంతో అందరు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

## అందరం కలిస్తేనే.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సాధ్యం : కమిషనర్



**కుప్పం, మేజర్న్యూస్:** స్వర్ణాంధ – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయని, వేరుచేసి వారికి ఇవ్వాలని చెప్పారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగించకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 4వ శనివారం మోన్ సూన్ హైజీన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మునిసిపల్ కమిషనరు వి.శ్రీనివాస రావు పేర్కొన్నారు. సీఎం చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నేలా 3వ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర నినాదం పాటిస్తూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం స్వచ్ఛమైన వాతావరణం పనిచేసే చోట శుభ్రతతో మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చి దిద్దుకుందాం అని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఇంటి ఇంటి నుండి 100% చెత్త సేకరణ, చెత్తను 100% తడి చెత్త పొడి చెత్తగా వేరు చేయడం, గణ వ్యర్థాలను 100% శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం చెత్త కుప్పలు లేని సమాజం, చేయడమే ధ్యేయంగా సీఎం ప్రతి నేలా 3వ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర నినాదంతో అందిపుచ్చుకుని కుప్పం మునిసిపాలిటిలో ఆగష్టు నెల 3వ శనివారం నిర్వహించాల్సిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని సెలవు దృష్ట్యా ప్రభుత్వం వారు 4వ శనివారం మోన్ సూన్ హైజీన్స్ కార్యక్రమాన్ని నిర్వహించావలసినదిగా తెలిపారని వారు పేర్కొన్నారు. అందులో భాగంగా ఈరోజు కుప్పం పురపాలక సంఘం 12 సచివాలయములలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పం పురపాలక సంఘం పరిధిలోని గౌరవ కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిటిడి కళాశాలలో అన్యమతస్తులను తొలగించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ పీజీ కళాశాల, హాస్టల్స్ లోని అన్యమతస్తులను తొలగించాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు చీనేపల్లి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్పీడబ్ల్యు, డిగ్రీ పీజీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ టి నారాయణమ్మ, డాక్టర్ భువనేశ్వరిలను శనివారం వేరువేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీకి చెందిన సంస్థలలో అన్యమతస్తులు ఉండరాదని యాజమాన్యం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆదేశాలను పాటిస్తూ హిందూ విద్యార్థులకు మాత్రమే హాస్టల్ వసతి కల్పించాలని కోరారు. ఇటీవల కొంతమంది హిందూ అని క్రైస్తవ మతానికి చెందిన సర్టిఫికెట్స్ తో విద్యార్థులు హాస్టల్స్ లో చేరినట్లు తెలిసిందన్నారు. టిటిడి నిబంధనలకు విరుద్ధంగా హిందువుల ముసుగులో హాస్టల్లో చేరిన అన్యమతస్థులు తమ తోటి సహచర విద్యార్థులను మతం మార్చే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని గుర్తించి అటువంటి వాళ్ళు హాస్టల్లో ఉన్నట్లయితే వారిని వెంటనే తొలగించాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక నగర సభ్యులు నాగులు, దీపక్ నాయక్, జి హెచ్ హెచ్ యఫ్ రమాదేవిలు ఉన్నారు.

## 1200 ఓటర్లు దాటితే సపరేటు పోలింగ్ కేంద్రం ఏర్పాటు



**సత్యవేడు, మేజర్న్యూస్:** నియోజవర్గ పరిధిలో ఎక్కడైనా ఓటర్లు సంఖ్య 1200 దాటితే సపరేట్గా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని రెవెన్యూ డిటి వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కొత్త ఓటర్లు నమోదు,జాబితా వంటి పలు అంశాలపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డిటి మాట్లాడుతూ పోలింగ్ ఏజెంట్లకు సంబంధించిన జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు సమర్పించాలన్నారు. ప్రతి ఓటరు వారి పోలింగ్ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరం లోపు ఉండేట్టు చూడాలన్నారు. వయసు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఎవరైనా ఓటరుగా నమోదు చేయించడానికి తగిన సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశానికి టిడిపి నాయకులు దిలీప్,దయ, వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకుడు రఘునాధ,బిజెపి నాయకులు గిరీష్ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్,డేటాఎంట్రీ ఆపరేటర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**గూడూరు, మేజర్న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ మిసెస్ భారతీ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

**చిల్లకూరులో:** మండల కేంద్రంలోని సచివాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, చిల్లకూరు పిహెచ్సి వైద్యాధికారి షాలోమ్ అరాఫత్లు పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో ప్రజలు పాటించవలసిన ఆరోగ్య నియమాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో చిల్లకూరు సొసైటీ చైర్మన్ కొండా రామచంద్రారెడ్డి, బీసీ నాయకులు దాసరి రాంప్రసాద్ యాదవ్, బెల్లంకొండ రాజేంద్ర, ఆర్.ఐ పూర్ణ, వీఆర్వోలు గిద్దలూరు రమణయ్య, లక్ష్మణ్ నారాయణ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాజనాలబండపై సత్య ప్రమాణాల జోరు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** జిల్లాలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండపై శనివారం సత్య ప్రమాణాల జోరు కొనసాగింది. ఉదయాన్నే టీటీడీ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తిచే ప్రసన్న ఆంజనేయస్వామి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. మదనపల్లి, నిమ్మనపల్లి రాజులూరు తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి పూజలు చేసుకున్నారు.

## ప్రేరణతో దివ్యాంగుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** అంగవైకల్యం, అందత్వం, మూగా, చెవిటి వంటి రకాలతో జీవనం సాగిస్తున్న దివ్యాంగులు ప్రేరణ ప్రతిభతో ఆకట్టుకున్నారు. ప్రేరణ హెల్పింగ్ సొసైటీ 18వ వార్షికోత్సవం సందర్భంగా, శనివారం మహతి కళాక్షేత్రంలో "ప్రేరణ సహృదయ" ప్రత్యేక ప్రతిభావంతుల వివిధ రకాల కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో 90కి పైగా చిన్నారులు పాల్గొని తమ ప్రదర్శనతో ప్రత్యేక ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా నవజీవన్ బ్లైండ్ రిలీఫ్ సెంటర్, శ్రీ వెంకటేశ్వర డెఫ్ అండ్ డంబ్ స్కూల్, పాస్ మనో వికాస్, రాస్, అక్షయ క్షేత్రం వంటి ప్రముఖ సంస్థల చిన్నారులు సంగీతం, నృత్యం వంటి ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా డిఎస్పి శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భూమి భారతీ ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్న బాపా రావు పర్యావరణం మీద అవగాహన కల్పిస్తున్న బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రేరణ సభ్యులు రాజశేఖర్, తరుణ్, ఎస్పి గణేశ్, శిరీష, ప్రేరణ బృందం పాల్గొన్నారు.

## పాలకులారా పట్టించుకోరు..అధికారులు అటువైపు చూడరు



పెద్దపంజాణి, మేజర్న్యూస్: మండలంలోని చలమంగళం పంచాయతీ హరిజనవాడలో వీధులు బురదమయంగా మారాయి. అధ్వానంగా ఉన్న వీధి రోడ్డు మీదనే వెళ్తున్న మరుగునీరు ఇళ్లలోకి వస్తున్నాయని దీంతో కాలనీవాసులు అనారోగ్య అనారోగ్యానికి గురవుతున్న అటు పాలకులు, ఇటు పంచాయతీ అధికారులు కాలనీ వాసుల సమస్యను పట్టించు కోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చలమంగళం గ్రామంలోని కాలనీ రోడ్లను బాగు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## రేస్ స్కూల్ లో ఘనంగా 2వ నేషనల్ స్పేస్ డే వేడుకలు



**చిల్లకూరు, మేజర్న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామములో రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 2వ నేషనల్ స్పేస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చంద్రయాన్ 3 ల్యాండర్ విక్రమ్ మరియు రోవర్ ప్రగ్యాన్ యొక్క నమూనాను ప్రదర్శించి పిల్లలకి చంద్రయాన్ 3 చంద్రుని యొక్క దక్షిణ ధృవంపైన ల్యాండ్ అయిన విధాన్ని మరియు ల్యాండర్ విక్రమ్ మరియు రోవర్ ప్రగ్యాన్ గురించి కరస్పాండెంట్ యల్లసిరి బాలచెన్నయ్య విద్యార్థులకు వివరించారు. అంతే కాకుండా నాటి ఆర్యభట్ట ఉపగ్రహం నుండి నేటి చంద్రయాన్ 3 వరకు మన శ్రీహరికోట లోని షార్ కేంద్రం నుండి ఎన్నో ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారని కరెస్పాండెంట్ విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు నేటి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలను అలవర్చుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని కళాశాల యాజమాన్యం డాక్టర్ సి.గంగిరెడ్డి పిలుపునిచ్చారు. కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 2025-26 ఏడాదికి చెందిన విద్యార్థులకు ఓరియంటేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సి.గంగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం, సమయపాలన ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, పూర్తి స్థాయితో నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. కళాశాలకు సంబందించిన ఆంక్షలు, వివరాలను తెలియజేశారు. బీటెక్ సంవత్సరానికి నూతనంగా స్థాపించిన విభాగాల గురించి భవిష్యత్తు ప్రణాళికలను విపులంగా వివరించారు.ప్రస్తుత సమాజంలో యువత ప్రాముఖ్యతను వారి భాధ్యతలకు దేశం పట్ల ఉండవలసిన కృతజ్ఞతను గుర్తుచేశారు. హెచ్ఓడి డాక్టర్ బి.రామ చంద్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఉన్నతమైన ఆంగ్ల బాష పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు, కష్టపడి పనిచేయడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చుని, సమయం సద్వినియోగం చేసుకోమన్నారు. ఇందులో భాగంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, డీన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిరబిరా కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ కుప్పం వైపు పరుగులు

**కుప్పం ప్రజల చిరకాలవాంఛ హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు**

**సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నీరు విడుదల**

**ఈనెల 29న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న సీఎం చంద్రబాబు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పం ప్రజల చిరకాలవాంఛ అయిన హంద్రీ నీవా నీరును ఈనెల 29న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం, పీఎంకే హుడా చైర్మన్ సురేష్ బాబు అన్నారు. కుప్పం కడ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హంద్రీనీవా చిట్టచివరి ప్రదేశమైన పరమసముద్రంచెరువు వద్దకు నీరు రానుండడంతో కుప్పంలో నీటి సమస్యకు శాశ్వతపరిష్కారం లభి స్తుందన్నారు. అదే కార్యక్రమలో



సీఎం సతీసమేతంగా పాల్గొని హంద్రీనీవా ద్వారా కుప్పంకు వస్తున్న కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి నీటిని చెరువులకు విడుదల చేస్తారన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పూర్తిగా వర్షాలపై మాత్రమే ఆధారపడే పరిస్థితి ఉండేదని కనీసం కుప్పం వరకు ఒక కాలువ ద్వారా నీరు వస్తుంది అనే ఆలోచన కూడా చెయ్యలేదని అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆపర భగీరథుడు చంద్ర బాబు అని కొనియాడారు. కుప్పంలో సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం అన్నారు. పీఎంకే హుడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో కుప్పంలో పెద్ద డ్రామా కంపెనీ నడిపారని, హంద్రీ నీవా పనులు గత 5 సంవత్సరాల్లో చిన్న పనికూడా చేయకుండా ప్రజలను పక్కదోవ పట్టించేందుకు పెద్ద ఎత్తున ఏకంగా జగన్ మోహన్ రెడ్డి కుప్పం కి వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటిని కాలువల్లో వదిలి శ్రీశైలం నుంచి నీరు అందించమని డ్రామా చేసి వెళ్లారని గుర్తుచేశారు.అయితే కుప్పం ప్రజలు వైసీపీ చేసిన తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టారని కనీసం ఒక్కరోజు కూడా కాలువలో నీరు లేకపోవడంతో వాళ్లు ఆడిన డ్రామాలు బయటపడ్డాయన్నారు. అయితే సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం అనుకున్న సమయం కన్నా ముందుగానే కుప్పంకి హంద్రీ నీవా ద్వారా నీళ్లు అందించాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేయించారన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, మునిసిపల్ చైర్మన్ సెల్వరాజ్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు వెంకటేష్, సుగుణమ్మ పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఉపాధ్యలు కోలా ఆనంద్‌కి మద్దు వాసు, మిత్రబృందం అభినందలు

**కేవిబి.పురం, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలాఆనంద్‌ని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. కోలా ఆనంద్‌ని శ్రీకాళహస్తి తొట్టంబేడు కాపునాడు అధ్యక్షులు నాగవరం మాధవరావు ఏపీఎస్ ఆర్టీసీ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ మురళి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దు వాసు, కోకోకోల జిల్లా డిస్ట్రిబ్యూటర్ మద్దు శ్రీను,అమర్ నాథ్, ఢిల్లీ, ప్రసన్న, తీగల చిన్న, ప్రసన్న, గిరిబాబు ఘనంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కోలాఆనంద్ పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ సంస్థాగతంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. అగ్ర నేతల బహిరంగ సభలు పీఎం నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుల సభలు విజయవంతం చేయడంలో ఎనలేని కృషి చేశారని



పలువురు కోలా ఆనంద్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవి వరించడానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి నాయకులకు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ నేతలు పలువురు కలసి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి కోలా ఆనంద్‌కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో కలసి కోలా ఆనంద్‌కీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## కనీవినీ ఎరుగని రీతిలో
# కుప్పం అభివృద్ధి

**కుప్పం రూపు రేఖలు మారబోతున్నాయి**

**మరికొన్ని పరిశ్రమలు తొందరలో రాక**

**పలు పరిశ్రమలకు ఇప్పటికే శంకుస్థాపన**

**కుప్పం వైపు మొగ్గు చూపుతున్న పారిశ్రామికవేత్తలు**

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రత్యేక అధికారి వికాస్ మర్మత్**

కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరగనుందని కడ ప్రత్యేక అధికారి వికాస్ మర్మాత్ అన్నారు. కుప్పం కడ కార్యాలయంలో శనివారం స్థానిక కడ అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుతో సమావేశం నిర్వహించిన అనంతరం వారు పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కడ పిడి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్.మునిరత్నంలు మాట్లాడుతూ కుప్పం ప్రాంతాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ఈనెల 29న సీఎం చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన నేపథ్యంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. ముఖ్యంగా తాగునీరు, సాగునీరుకు భవిష్యత్తులో కూడా ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వతంగా హంద్రీ నీవా ద్వారా నీరు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారని సీఎం చేతులమీదుగా నీరు విడుదల చేయనున్నారన్నారు. అదేవిధంగా కుప్పం ప్రాంతంలో నీరు పుష్కలంగా ఉండడంతో పరిశ్రమలు కూడా ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని, ఇప్పటికే పలు ఎంఓయులు కూడా చేశామన్నారు. అదేవిధంగా కుప్పం నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రూపొందిస్తోందని అందుకోసం ఇప్పటికే ప్రణాళికలు రూపొంది స్తున్నామని పిడి తెలిపారు. స్మార్ట్ మున్సిపాలిటీ కోసం రోడ్డు వెడల్పు చేసేందుకు చర్యలు చేపట్టామని,కాలువ పనులు కూడా పూర్తిగా చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యురాలు సుగుణమ్మ, యావత అధ్యక్షులు వెంకీ పాల్గొన్నారు.

# నేడు జరుగనున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**తిరుపతి జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలు**

**హాజరుకానున్న 1450 అభ్యర్థులు : జిల్లా రెవెన్యూ అధికారి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు జిల్లాలో జరగనున్న ఏపీపీఎస్సీ కంప్యూటర్ డిపార్ట్‌మెంటల్ పరీక్ష, ఆగస్ట్ 2025 పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో ని ఛాంబర్ నందు సంబంధిత అధికారులతో రేపు జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీన న నిర్వహించనున్న ఏపీపీఎస్సీ డిపార్ట్‌మెంటల్ పరీక్ష (గ్రామ సర్వేయర్లు) పరీక్షలు ఉ. 10 నుండి మ 1, మ.3 నుండి సా 6 వరకు 3 పరీక్ష కేంద్రాల నందు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 3 పరీక్ష కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందనీ 1450 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ఒక డిప్యూటీ తాసిల్దార్ లైజన్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని , పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం,విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్‌టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీపీఎస్సీడిపార్ట్‌మెంటల్ పరీక్ష (గ్రామ సర్వేయర్లు).

**ఆగస్ట్ 2025 పరీక్ష కేంద్రాల వివరాలు:**

405- శ్రీపద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, (టీటీడీ), వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి.

406- శ్రీపద్మావతి ఉమెన్స్ జూనియర్ కళాశాల, (వింగ్-ఎ), శ్రీపద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, కాలేజ్ పక్కన, తిరుపతి.

407- శ్రీపద్మావతి ఉమెన్స్ జూనియర్ కళాశాల, (వింగ్-ఎ), శ్రీపద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, డిగ్రీ కాలేజ్ పక్కన, తిరుపతి.

ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ నుండి టి.ఎస్. రాజ్ గోపాల్, అసిస్టెంట్ సెక్రటరీ, ఎం.జగదీష్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఎ.యోగేష్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# హాథిరాంజీ మఠంను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయము, కోర్టుకూడా ఉండేవని తెలిపారు. గడిచిన 30, 40 సంవత్సరాల నుంచి మఠం వాళ్లు 60 షాపులకు పైగా అద్దెకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ భవనం దగ్గర మెయింటెనెన్స్ సరిగా లేకపోవడం వలన కాలక్రమీణా భవనం శిధిలావస్థకు చేరిందని మొదటి అంతస్తులో కొన్నిచోట్ల పగుళ్ళు, కృంగిపోవడం జరిగిందని తెలిపారు. దీన్ని ఏడు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లు తరచుగా పరిశీలించడం జరిగిందని ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి మఠం వాళ్లు దేవాదాయ శాఖ వారికి లేక రాయడం జరిగిందని, అనంతరం ఐఐటి నిపుణులు భవనాన్ని పరిశీలించిన రిపోర్టు మేరకు మఠంలోని పగుళ్లు, కుంగి పోయిన ప్రదేశాలను చూడడం కచ్చితంగా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఐఐటి నిపుణులు తెలపడం జరిగిందని తెలిపారు. హాథిరాంజీ మఠం భవనాన్ని పూర్తిగా కూల్చివేస్తామన్నది అపోహ మాత్రమేనని, కొన్నిచోట్ల పగుళ్ళు కృంగిపోవడం వల్ల భవనం శిధిలావస్థకు చేరడం జరిగిందని తెలిపారు. ఎవరికి ప్రాణం నష్టం జరగకూడదనేదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ మఠం బంజారా కమిటీకి సెంటిమెంటుతో కూడినదని వారి మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉండదని తెలిపారు.కుంగిన, పగుళ్ళు వచ్చిన ప్రాంతాల్లో మాత్రమే ఏమి చేయాలన్నది ప్రత్యామ్నాయ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఐఐటి నిపుణులు ఇచ్చిన రిపోర్టు మేరకు శాసనసభ్యులు, కమిషనర్, సాధువులు, షాప్ ఓనర్స్‌తో కలిసి చర్చించుకొని తగు నిర్ణయాలు తెలపడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వానికి కూడా దేవాలయాలకు, మఠాలకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే ప్రాణా నష్టం జరగకుండా చూడడం మా బాధ్యత అని తెలిపారు. తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ హాథిరాంజీ మఠంను భక్తులకు విస్తీర్ణమైన ప్రదేశంలో నివాసముండి భోజనాలు చేసి కాలినడకన తిరుమలకు వెళ్లడం ఆనవాయితగా వచ్చేది అన్నారు. హాథిరాంజీ మఠం పురాతనమైంది అని భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా భక్తులకు, ఇక్కడ ఉన్నటువంటి దుకాణాల వారికి ప్రమాదం జరగకుండా చూడాలని అధికారులకు ప్రభుత్వము ఆదేశించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్‌తో కలిసి ఇక్కడ పరిస్థితులను పరిశీలించడం జరిగినదని తెలిపారు. ఐఐటి నిపుణులు నివేదిక ఇచ్చారు వారు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవనాన్ని పూర్తిగా కూల్చివేస్తామని మీడియా ద్వారా అపోహలు రావడం జరిగిందని, తెలంగాణ, మహారాష్ట్ర, పాండిచ్చేరి మఠాధి పీఠాధిపతులు ఈ భవనాన్ని కూల్చకూడదని తెలిపారన్నారు. కలెక్టర్, ఐఐటి నిపుణులు ఈ భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరించే దిశగా చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫుల్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మఠం ఎఓ బాపిరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 27న శ్రీకపిలేశ్వరాలయంలో వినాయక చవితి వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో ఆగస్టు 27న వినాయక చవితిని ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, శ్రీ వినాయక స్వామివారి మూలవర్లకు అభిషేకం, అర్చన చేపడతారు. సాయంత్రం 5.30 గంటలకు వినాయకస్వామివారికి మూషికవాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు.

**రెండో ఘాట్ రోడ్డులోని ఆలయంలో...** రెండో ఘాట్ రోడ్డులోని శ్రీ వినాయకస్వామివారి ఆలయంలో వినాయక చవితి సందర్భంగా ఉదయం 8 నుండి 9 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహిస్తారు. అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి.

# చిరంజీవికి డాక్టరేట్ పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మ్యాక్స్ హెల్త్ కేర్ ఫౌండేషన్ సీఈవోగా పేద ప్రజలకు అందించిన ఉచిత వైద్య సేవలను గుర్తించి అమెరికన్ డెలవర్ స్టేట్ యూనివర్సిటీ చిరంజీవికి డాక్టర్ పురస్కారం అందజేసింది. చిత్తూరు జిల్లా ఎస్ఆర్. పురం మండలం నంవర్వరాజపురానికిచెందిన ఘట్టం చిరంజీవి ఉద్యోగరీత్యా లండన్‌లో స్థిరపడ్డారు. స్వదేశంపై ఉన్న మమకారంతో మ్యాక్స్ హెల్త్ కేర్ ఫౌండేషన్ సీఈఓగా సేవలందిస్తూ తిరుపతి జిల్లాలో ఉచిత దయాగ్నొస్టిక్ హెల్త్ కేర్ ఏటీఎం సెంటర్‌ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఆయన సేవలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తూ కృషిని గుర్తించి అమెరికన్ డెలవర్ స్టేట్ యూనివర్సిటీ చెన్నైలోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో శనివారం డాక్టరేట్ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. చిరంజీవికి డాక్టరేట్ పురస్కారం వరించడాన్ని పలువురు ప్రశంసించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, మాక్స్ ఫౌండేషన్ స్టాఫ్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



# శివశంకర్‌కు డాక్టరేట్ పురస్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మ్యాక్స్ హెల్త్ కేర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్‌గా జొన్నలగడ్డ శివశంకర్ సేవలను గుర్తించి అమెరికన్ డెలవర్ స్టేట్ యూనివర్సిటీ డాక్టరేట్ పురస్కారం అందజేసింది. జొన్నలగడ్డ శివశంకర్ చిన్న వయసు నుండి సేవా కార్యక్రమాలతో పాటు జిల్లాలో ఉచిత దయాగ్నొస్టిక్ హెల్త్ కేర్ ఏటీఎం సెంటర్‌ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆయన అందించిన సేవలను గుర్తించి అమెరికన్ డెవలపర్ స్టేట్ యూనివర్సిటీ శనివారం చెన్నైలోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో డాక్టరేట్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. శివశంకర్‌కు డాక్టరేట్ రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మ్యాక్స్ హెల్త్ కేర్ ఫౌండేషన్ స్టాఫ్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.



# కోలా ఆనంద్‌ను సత్కరించిన

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మురళి రాయల్

**రేణిగుంట మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులు ఎన్నికైన కోలా ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన రేణిగుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కందుకూరి మురళి రాయల్. శనివారం శ్రీకాళహస్తిలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ప్రెస్‌క్లబ్ ఉప అధ్యక్షులు చిన్నరావు, ప్రైమ్ నైన్ ముని రామయ్య, గరుడా టివి పాత్రికేయులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

## ఆర్డీఓ ఎం.శ్రీనివాసులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. శనివారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై పోలీస్ అధికారులు, సంబంధితశాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ఈ ఉత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమర్జనం కట్టమంచి చెరువు నందు మాత్రమే చేయవలసి ఉంటుందని, చెరువు వద్ద సరిపడా బారికేట్లు, ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయాల్సినదిగా, భక్తులకు త్రాగు నీరు సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలందరూ ఎంతో సంతోషముగా వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు. డిఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం వినాయకుని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగిందని, అలాగే ఈసారి కూడా ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ వైర్లు కేబుల్ వైర్లు అడ్డురాకుండా ఏపీఎస్‌పిడిసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయకుని ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన ఏర్పాట్లు నిమజ్జనం సందర్భంగా మూడవరోజు, ఐదవరోజు, తొమ్మిదవ రోజు, 11వ రోజులలో విగ్రహాలను వీటిలో నిమజ్జనం చేసేటప్పుడు పాటించాల్సిన భద్రతా చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో, గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ సిఐ మహేశ్వర్, టూ టౌన్ సిఐ నెట్టి కంటయ్య, అడిషనల్ డీఎంఅండ్ హెచ్ ఓ వెంకట ప్రసాద్, అగ్నిమాపక శాఖ అధికారి కరుణాకరణ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారి రూపశ్రీ, ఏపీ ఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఈఈ ఏవి ఎస్ ఎస్ ప్రసాద్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్, పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు రామభద్ర, హరి, జయచంద్ర, తోటపాల్యం వెంకటేష్, సునీల్, గోకుల్ యాదవ్, మధు,చైత్రేష్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ దివస్



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డివి రమణ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల మేరకు స్వర్ణాంధ్ర నిర్మాణంలో భాగంగా సాయి నగర్ పంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పంచాయితీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మరుగుదొడ్లను బ్లీచింగ్తో తో శుభ్రపరిచి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాత వీరాపురం సుబ్బారెడ్డికి శ్రద్ధాంజలి

**– బీసీ సంఘం నేత పి బాలాజీ ప్రసాద్ రెడ్డి**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలం పాత వీరాపురంలో గ్రామ పెద్దలు రెడ్డివారి సుబ్బారెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి ఏపీబీసీ సంఘం అధ్య క్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల వైసీపీ ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి.ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి పాత గుంట గురవారెడ్డి రెడ్డివారి మోహన్ రెడ్డి జయశంకర్ రెడ్డి తొండమనాడు వెంకట ముని రెడ్డి.పి శంకర్ రెడ్డి పి. రవి రెడ్డప్ప రెడ్డి మునస్వామి రెడ్డి తదితరు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాకు పింఛను ఇప్పించండి మహాప్రభు

**– "అధికారులను వేడుకుంటున్న ఒక వృద్ధుడు"**



**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:** వయసు మీద పడి నడవలేని పరిస్థితుల్లో ఉన్నాను నాకు పించను ఇప్పించండి మహాప్ర భో అంటూ ఒక వృద్ధుడు శనివారం పూతలపట్టు మండల అభివృద్ధి కార్యాలయం నందు ఇన్చార్జి ఎంపీడీవో శ్రీని వాసులు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి కి అర్జీ ఇచ్చా రు. అర్జీ తీసుకున్న అధికారులు ఈ విషయాన్ని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయనకు చెప్పారు ఎలాంటి పరిస్థితులలోనూ అధికారులు చెప్పి నీకు పెంచను వచ్చే విధంగా న్యాయం చేస్తామని ఆయనకి శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

## గొడుగు చింత దేవాలయంలో చోరీ

**– 50 వేలు నగదు, బంగారు నగలు అపహరణ**



**చిత్తూరుబ్యూరో మేజర్‌న్యూస్:** మండలంలోని గొడుగు చింత గ్రామం నందు గల ముత్యాలమ్మ దేవాలయం నందు శుక్రవా రం రాత్రి చోరీ జరిగినట్లు శనివారం గ్రామస్తులు పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ ఫిర్యాదు చేసారు గ్రామస్థులు వివరాల మేరకు గ్రామానికి సమీపాన చెరువు కట్ట దిగువ ఉన్న ముత్యాలమ్మ గుడి ఉన్నది శుక్రవారం రాత్రి గుడి ఇనప క్రమ్మలను పగలగొట్టి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు గుడిలో ఉన్న హుండి ని పగలగొట్టి50 వేల రూపాయల నగదును బంగారు తాళిబొట్టు మిగిలిన విలువైన వస్తువులు దొంగలించి పోయారని వారు పోలీసుల తెలిపారు ఇదివరకే ఆ గుడి నందు మూడుసార్లు దొంగతనం జరిగినట్లు తెలిపారు ఎమ్మెల్యే మురళీమోహన్ సొంత గ్రామమైన గొడుగుచింతలో ఇలాంటి సంఘటన జరిగిందని ఎమ్మెల్యే దృష్టికి జరిగిన సంఘటన గ్రామస్తులు తీసుకెళ్లారు విషయము పూతలపట్టు పోలీసులు తెలియజేసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## 86 మార్కులకు ఎంపికైన సోమశేఖర్ గౌడ్ ఉపాధ్యాయ పోలీసులకు ఎంపిక



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయితీ పాత సొంత వీ ధిలో నివసిస్తున్న శ్రీనివాసులు శ్రీదేవి దంపతులకు కుమారుడు సురగాని సోమశేఖర్ గౌడ్ 86 మార్కులతో ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. సోమశేఖర్ తండ్రి వేణుగోపాల స్వామి ఆలయంలో టిటిడి సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. కుమారుడి సాంగ్ శేఖర్ డీఎస్సీలో సత్తా చాటి అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో వారి కుటుంబ సభ్యులు హర్ష వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి రెండు ఉద్యోగాలకు ఎంపీ కావడం అదృష్టమని ప్రజలు అభినందించారు. అదేవిధంగా ముస్లిం కాలనీకి చెందిన మహమ్మద్ రఫీ, సిద్ధిక్ వీరు కూడా డీఎస్సీలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఉపాధ్యాయుడికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## జన విజ్ఞాన వేదిక జిల్లా స్థాయి మహా సభలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక మహాసభలకు గోడ పత్రికలను జెవివి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. శనివారం మద్యాహ్నం విశ్రాంత ఉద్యోగుల భవనము నందు గోడ పత్రికలు విడుదల సందర్భంగా మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక మహాసభలు గూడూరు విశ్రాంత ఉద్యోగుల భవనమునందు 24వ తేదీన (ఆదివారం) జరుగుతుందన్నారు. 32 సంవత్సరాలుగా సైన్స్ ప్రచార సంస్థగా మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన పెంపొందిస్తూ ప్లాస్టిక్ నిర్మూలించాలని, చెట్లను పెంచాలని ప్రజలను మంచి మార్గంలో నడవాలని తెలియజేస్తూ ఇలా సమాజంలోని అన్ని అంశాల మీద పనిచేస్తున్నటువంటి వేదిక జనవిజ్ఞాన వేదిక రాబోయే రోజుల్లో ఇంకా సమాజం కోసం ఏం చేయాలి ప్రజలకు మూఢనమ్మకాల పై అవగాహన కల్పించడం అనే అంశాల మీద చర్చించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఏ పాశిం సునీల్‌ఖుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం, పెద్ సంఖ్యలో విద్యార్థులు స్థానికులు హజరౌ విజయవంతం చేయాలని కోరారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - మేయర్ ఎస్ అముద



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వర్షా కాలంలో పరిసరాల పరిశు భ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధుల బారిన పడకుండా ఉండగలమని మేయర్ ఎస్ అముద చెప్పారు. "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో "మాన్ సూన్ హైజిన్" అంశంపై ప్రత్యేక అవగాహన, ర్యాలీ, దోమల నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఇన్చార్జి కమిషనర్ వెంకటరామిరెడ్డి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా.పి.లోకేష్ పాల్గొన్నారు. లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మేయర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో నగరంలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటున్నామని.. ప్రజల సైతం నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చామంతిపురంలో అవగాహన ర్యాలీ, దోమల నియంత్రణ చర్యలు నిర్వహించారు. కర పత్రాలు పంపిణీ చేశారు. నగరపాలక పరిధిలోని అన్ని వార్డుల్లోనూ అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలో నిర్వహించి, దోమల నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇందు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కు ఘనంగా సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌ని జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ నేతృత్వంలో రేణిగుంట మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కలసి కోలా ఆనంద్‌ని ఘనంగా సన్మానించారు. మార్వాడీలు వేషధారణతో కూడిన తలపాక, పట్టు వస్త్రాలు, గజపూల మాలతో ఘనంగా సత్కరించి ఆయనకు అభినం దనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ మాట్లాడుతూ బీజేపీలో కోలా ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా, రెండు సార్లు రాష్ట్ర కార్యదర్శిగా ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా నియమించిన జాతీయ నాయకులు, ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి మరియు ప్రత్యేకించి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలుతో కలసిమెలిసి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కోలా ఆనంద్ ఉపాధ్యక్షులు పదవి దక్కడం సంతోషదాయకమని బీడీ బాలాజీ, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పీకే గోపి అచ్చారి, పెద్దపాలెం రవి ఆచారి, కండ్రిగ యతీంద్ర రెడ్డి, జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లాట్, కొండేటి ప్రేమ్, కలవపూడి అన్నపూర్ణమ్మ , పూమని, ముని వేలు, వెంకటముని రెడ్డి, అశోక్, ఆనంద్, పురుషోత్తం, జనంకోసం వేణు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి సమాజానికి సేవ చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్న తనము నుండే సేవా భావాన్ని పెం పొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరాలని జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు కోరారు. ఆర్పీ బిఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. శ్రీకాళహస్తిలో ఇప్పటి వరకు 32 మంది తృతీయ సోపాన్, 12 మంది రాజ్యపురస్కార్ అవార్డులు పొందనట్లు తెలిపారు. ముం దుగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకటయ్య మాట్లా డుతూ చదువుతో పాటు సేవాభావాన్ని అలవరుచుకొవాలని కోరారు. స్కౌట్స్ మాస్టర్ ఎస్ కె. అజారుద్దీన్, కె. మహేంద్ర, ఉపాధ్యాయులు మణి విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వల్ల కాలిగే ఉపయోగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 60 మంది విద్యా ర్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ చేరేందుకు ముందుకు వచ్చారు.

## పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బైరాగి పట్టెడలోని బాబు జగజ్జీవన్ రామ్ పార్కులో పాడైపోయిన పరికరాలకు మరమ్మత్తులు చేయించి వాకర్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గోవిందరాజు స్వామి వాకర్స్ వాకర్స్ అసోసియేషన్, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయలు విజ్ఞప్తి చేశారు. స్వచంద్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టేందుకు శనివారం పార్కు విచ్చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యలను కలసి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. డాక్టర్ పిసి రాయులు మాట్లాడుతూ నగర ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తున్న బాబు జగజ్జీవన్ రామ్ పార్కులో పాడైన బెంచీలు, లైటింగ్ సదుపాయాలు, నడక మార్గాల పునరుద్ధరణ, నీటి సదుపాయం సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉదయం, సాయంత్రం వందలాది మంది వాకర్స్, పిల్లలు, వృద్ధులు ఉపయోగించే ఈ పార్క్‌ను శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ పార్కులో పాడైపోయిన పరికరా లతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు రఘు, మెంబర్స్ రెడ్డప్ప మురళీకృష్ణ ఉన్నారు.

## సాంస్కృతిక పోటీలలో ఎస్ జి ఎస్ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం జరిగిన పలు రకాల సాంస్కృతిక పోటీల్లో ఎస్ జి ఎస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు, ప్రశంసాపత్రాలు పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండలరావు, డాక్టర్ కోటేశ్వరయ్య, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రిటైర్డ్ తహసీల్దార్ పై దాడి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రిటైర్డ్ తహ సిల్దార్‌పై దాడి చేసిన సంఘటన శని వారం చోటు చేసుకుంది .వివరాల్లోకెళ్తే అహమ్మద్ హుస్సేన్ (75)పుంగనూరు తహసీల్దార్‌ను కలవడానికి మదనపల్లి నుండి పుంగనూరుకు బస్సులో వస్తుండగా, పలమనేరు కు చెందిన షేర్ ఖాన్ (38) బస్‌లో ఫోన్‌లో గట్టిగ మాట్లాడతుంటే మెల్లగా మాట్లాడాలని కోరినందుకు పుంగునూరు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర బస్సు దిగి తహసీల్దార్ కార్యాలయంలోకి రిటైర్డ్ తాసిల్దార్ వెళుతుండగా చౌడేపల్లి కరీం పుంగనూరు సాదిక్ ముగ్గురు కలసి ఆయనను కొట్టడం జరిగింది. వెంటనే రిటైర్డ్ తహసీల్దార్ అహమ్మద్ హుస్సేన్ పుంగనూరు సిఐ సుబ్బారాయుడు కి పిర్యాదు చేయడం జరిగింది.

## వాకాడు లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వర్ణాంధ్ర



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులపై కార్యక్రమం నిర్వహిం చారు. శనివారం వాకాడు లోని దళితవా డలో మురికి కాలువలోని నిల్వ ఉన్న చెత్త చేదారం తొలగించారు, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని పరిశుభ్రత చేశా రు. పాత హరిజనవాడలో డ్రైనేజీ కాలువలను మరమ్మతులు చేయాలని స్థానికులు అధికారులను సూచించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ వా ణి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యాఎస్ ఏఈ సుమాంజలి, పిఆర్‌ఏఈ కిరణ్, ఎంఈఓ బాబు, ఏపీవో విజయ, డిప్యూటీ ఎంపీడీవో ఉమామ హేశ్వరరావు, నువ్వు దశాకల సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## నేడు జూనియర్ బాల,బాలికల షూటింగ్ బాల్ సెలెక్షన్స్



**కుప్పం, మేజర్‌న్యూస్:** నేడు రామకుప్పంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో జూనియర్స్ విభాగంలో బాలుర, బాలికల చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ తెలిపారు. క్రీడా నైపుణ్యం కనపరిచిన మీ మీ విద్యా సంస్థ లోని క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపీక చేసి సెప్టెంబర్ మొదటి వారంలో జరగబోయే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపడం జరుగుతుందని చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్, ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ తెలిపారు.కావున మీ మీ విద్యాసంస్థ లోని క్రీడాకారులను సిద్ధం చేసుకావాలని వారు తెలిపారు.ఇతర వివరములకు షూటింగ్ బాల్ అసోసియేషన్ చిత్తూరు.ఆర్గనైజింగ్ సెక్రెటరీ.పి.టి. వేణుగోపాల్ ( 63018 31236) సంప్రదించాలని కోరారు.

## నక్కల కాలనీలో కార్డెన్ సెర్చ్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు డీఎస్పీ మహమ్మద్ అజీజ్ సూచనలతో కార్వేటి నగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమం తప్ప ఆధ్వర్యంలో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య తమ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. మం డలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ నక్కల కాలనీ యందు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సుమారు 12 మోటార్ సైకిల్ లను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. మోటారు సైకిళ్లకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. నక్కల కాలనీ గ్రామ వాసులకు సీఐ హనుమంతప్ప తగుచూచనలు ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు.

## వన వేణుగోపాలస్వామికి అభిషేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంక రించారు. స్వామికి శనివారం. పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు అ త్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామిని దర్శిం చుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించు కున్నారు. కార్యశ్రీతీవ్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## కోదండ రామస్వామి ఆలయంలో పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హనుమత్సు లక్ష్మణ సీతా సమేత శ్రీ కోదండ రామాలయం నందు శనివారము అమావాస్య సందర్భంగా మూలవార్లకు మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకము, అలంకరణ జరిగినది. ప్రతిరోజు మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## డీఎస్సీ రాష్ట్ర స్థాయిలో లావణ్య ప్రతిభ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో మండలంలోని శంకర్రాయలపేటకు చెందిన లావణ్య రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. శంకర్రాయలపేట గ్రామానికి చెందిన యం.శంకరప్ప కుమార్తె లావణ్య బీసీ ఏ కేట గిరీలో జిల్లా స్థాయి స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 5 వ ర్యాంకు , టీజీటీ విభాగంలో రాష్ట్రంలో 6వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లావణ్యను తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

## భూ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి



**కోట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపడుతున్న భూ సర్వేలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోటమండల తాసిల్దార్ జేజేరావు పేర్కొన్నారు. కోట మం డలం, కోట గ్రామపంచాయతీలో ప్రీ రీ సర్వేపై గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం తాసిల్దార్ జై జై రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన సర్వేలో అనేక లోపాలను గుర్తించిన కూటమి ప్రభుత్వము రైతులకు న్యాయం చేసేదానికొరకు సమగ్ర భూ సర్వే ని చేపట్టిందన్నారు. అందులో భాగంగా మండలంలో ప్రీ సర్వేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రీ సర్వేలో రైతులు తమ అభ్యంతరాలను గ్రామ సభలలో నివేదిస్తే సర్వే సమయంలో రెవెన్యూ సిబ్బంది వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. రీ సర్వే సమయంలో రైతులు తమ వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు, లింకు డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ స్టాంపులు అధికారులకు చూపించాలన్నారు. భూ సమస్యలతో ఇబ్బందులకు ఎదుర్కొంటున్న రైతులు ఈ సర్వే తో భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జేజేరావు, ఆర్ఐ ప్రసాద్, మండల సర్వే గోపిరెడ్డి,వీఆర్వో రమణయ్య, కమల,వీఆర్ఏలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నాలుగవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్" కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయం, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు."స్వచ్ఛత అనేది మన బాధ్యత మాత్రమే కాదు, అది మన సమాజానికి ఇచ్చే బహుమతి" అంటూ జిల్లా ఎస్పీ ప్రజలందరూ పరిశుభ్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయము నందు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ రాజశేఖర రాజు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి సిబ్బందిచే స్వచ్ దివస్ పై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్ ఏ.ఆర్. డి.ఎస్పీ చిన్ని కృష్ణ, మహబూబ్ బాషా, ఆర్ఐలు సుధాకర్, చంద్రశేఖర్ లతో కలిసి పరిశరాలను శుభ్రం చేసి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు.మంచి పరిసరాలు మంచి ఆలోచనలకు దారితీస్తాయి. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి" అని పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించి, దోమలు బారి నుండి కాపాడుకోవాలి

**- తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ శ్రీకాళహస్తి పట్టణం మాడ వీధులలో ర్యాలీ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలను దోమలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని, మురికి కాలవలలో ప్లాస్టిక్, వ్యర్థాలు ఇతర వస్తువులు వేయకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డి ఈ, ఏ ఈ, కాసరం రమేష్, సానిటరీ సిబ్బంది, మెప్మా, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సర్వేయర్ అనుచిత వ్యాఖ్యలపై సోమసముద్రం గ్రామస్తుల ఆందోళన



**చిట్టమూరు మేజర్ న్యూస్:** మండలంలోని సోమసముద్రం అగ్ర హారం గ్రామస్తులు శని వారం తహశీల్దార్ కార్యా లయం ఎదుట ఆందో ళన చేపట్టారు. శుక్రవా రం సోమసముద్రం అగ్రహారం గ్రామానికి చెందిన స్మశానం,మేత పోరంబోకు భూమిలో సర్వే చేపట్టిగా ఏర్పడ్డ వివాదంలో మండల సర్వే యర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ఓ ప్రైవేటు వ్యక్తికి కట్టబెట్టడాన్ని నిరసిస్తూ ఆందోళన చేప ట్టారు. గ్రామస్తులపై దురుసుగా వ్యవహరించి,అనుచిత వ్యాఖ్యలు చేసిన సర్వేయర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని,ప్రభుత్వ భూమిని అక్రమంగా చేయించుకున్న పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. ఉన్నతాధికారులకు సమస్యను నివేదించి పరిష్కారం చూపుతామని తహశీల్దార్ సతీష్ కుమార్ హామీ ఇవ్వడంతో వెనుదిరిగారు.

## ఉచిత దంత శిబిరం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** అరుణ్ డెంటల్ కేర్ వారిచే కుప్పం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ నందు ఉచిత దంత వైద్య శిబిరం దిగ్విజ యంగా జరిగింది. ఈ శిబిరానికి సుమారుగా 300 మందికి పైగా హాజరు అయ్యారు. వారికి ఉచిత దంత చికిత్సకచేయడం జరిగింది డాక్టర్ అరుణ్ మాట్లాడుతూ దంత సంరక్షణ గురించి అవగాహన కల్పించారు దంత సమస్యలు ఆరంభంలో ఉండేటప్పుడే వైద్యున్ని సంప్రదించి తగిన చికిత్స చేసుకోవాలని తెలియజేశారు. దంతాలు శుభ్రంగా ఉంచుకోవడంలో మెళకువలు సలహాలు తెలియజేశారు. దంతాలు ఆరోగ్యంగా ఉండడానికి పోషక ఆహారాలను తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ శివ సాయి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ఉపాధ్యాయులు డాక్టర్ జగన్నాధరావు మరియు ప్రవీణ్ కుమార్, రామకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ కొడుతున్న బోర్, స్టాటర్

**- పట్టించుకోని పంచాయితీ అధికారులు**

**- పలువురికి షాక్.. భయందోళనతో గ్రామస్థులు**

**చిత్తూరుబ్యూరో మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ అధికారులు పటిం చుకొక పోవడం కారణంగా పి కొత్తకోట గ్రామ పంచాయితీ పరిధి లోని చవటపల్లి హరిజనవాడ లోఉన్న తాగునీతి విద్యుత్ బోర్, విద్యుత్ స్టాటర్ షాక్ కొడుతుంది. గ్రామ ప్రజలు పంచాయితీ అధికారులు దృష్టి కి తీసకెళ్లిన పంచాయితీ అధికారులు నిమ్ముకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. గ్రామానికి తాగునీరు సరఫరా చేయడానికి ప్రతిరోజు విద్యుత్ బోరు వద్ద ఉన్న విద్యుత్ స్టాటర్ విద్యుత్ షాక్ కోటుతుందని పలు వురు వాపోతున్నారు. ఇది వరకే పలువురుకి విద్యుత్ షాక్ కొట్టి హాస్పిటల్ వెళ్లి చికిత్స పొందడం గమనార్హం. విద్యుత్ షాక్ కొట్టడం చేత పలువురు భయందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతుతం వర్షా కాలంలో విధ్యుత్ షాక్ అధికమైై అవకాశాలు ఉన్నాయని చవటపల్లి హరిజనవాడ భయాందోళన కు గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. పంచాయితీలో స్థా నికలు సమస్యలు పై పంచాయతీ అధికారులు కు అనేక సార్లు తెలిపిన స్పందించరు. కావున ఇప్పటికైన్నా ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని గ్రామ ప్రజలని విద్యుత్ షాక్ నుంచి కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## జీలగలు నవ ధాన్యాలు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని ఇలగనూరు సచివాలయం లో రైతులకు 50 శాతం సబ్సిడీతో జీలగలు నవధాన్యాలు అందజే శారు. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వం అని గతంలో దివంగత నేత మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఎన్నో వరి కోత మిషన్లు, రైతు రథాలు, టార్ బాలిన్ పట్టలు, నాగేళ్లు, స్ప్రేయర్లు, ఎన్నో పనిముట్లు తొట్టంబేడు మండలంలో సబ్సిడీతో అధికంగా ఇచ్చిన ఘనత గోపాలకృష్ణారెడ్డికి దక్కిందని వారి తనయుడు శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి రాష్ట్రంలో 9 డ్రోన్లు తొట్టంబేడు మండలానికి ఇచ్చిన ఘనత బొజ్జల సుధీర్ రెడ్డికి దక్కిందని, అదేవిధంగా వ్యవసాయ అధికారులు కూడా ఎప్పటికప్పుడు మండలంలో రైతులకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇలగనూరు మాజీ సర్పంచ్ మధు నాయుడు, వ్యవసాయ సహాయ అధికారులు పవన్ , వినయ్ తుల్లా, రైతులు నాగూరు, కుమారస్వామి , సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల హింసపై జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు

**6 వారల లోపల దర్యాప్తు నివేదిక సమర్పించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ డీజీపీకి ఆదేశం**

**ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు లేకపోవడం అనుమానాస్పదం**

**ఎంపీ గురుమూర్తి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా చోటుచేసుకున్న తీవ్ర గందరగోళం, హింసాత్మక ఘటనలపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి చేసిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతోంది. ఫిబ్రవరి 3 2025న జరిగిన సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కేలా ఉండటమే కాకుండా మానవ హక్కుల ఉల్లంఘనలకు, ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినడానికి కారణమయ్యాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల రోజున తమ పార్టీ కార్పొరేటర్లతో కలిసి తాను ప్రయాణిస్తున్న బస్సుపై దుండగులు దాడి చేసి, అద్దాలు పగలగొట్టి, డ్రైవర్‌పై దాడి చేసి, టైర్లగాలి వదిలేసిన ఘటన రికార్డులోనూ ఉందని ఎంపీ వివరించారు. ఈ ఘటన పోలీసుల సమక్షంలోనే జరిగినప్పటికీ, కేసునమోదు సమయంలో పలువురు నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేకపోవడం అనుమానాస్పదమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల అనంతరం ఎంపీ గురుమూర్తి సమర్పించిన ఆధారాలు, మీడియా రిపోర్టులు, హైకోర్టు ఆదేశాలను కూడా జాతీయ మానవ హక్కులకమిషన్ పరిశీలనలోకి తీసుకుంది. ఎఫ్ఐఆర్ నం.18/2025 ఎస్వీ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో నమోదు అయినప్పటికీ, దర్యాప్తు సక్రమంగా జరగడంలేదని ఎంపీ వాదించారు. ఈ నేపథ్యంలో కమిషన్ వరుసగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి నివేదికలు కోరింది. ఫిబ్రవరి 21, జూన్ 20, ఆగస్టు 22 తేదీల్లో మూడు విడతలుగా అదనపు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. డీజీపీ సమర్పించిన నివేదికలో ఎన్నికల భద్రత కోసం 133 మంది పోలీసులు, సీసీటీవీ ఫుటేజిలు, డ్రోన్లను వినియోగించినప్పటికీ పోలింగ్ కేంద్రానికి 400 మీటర్ల దూరంలో దాడి జరిగిందని, దాని ఫలితంగా ఎన్నిక వాయిదా పడిందన్నారు. అనంతరం హైకోర్టు ఆదేశాల మేరకు210మంది అదనపు పోలీసులు, పెట్రోలింగ్ బృందాలను వినియోగించి ఫిబ్రవరి 4న ఎన్నికలు నిర్వహించామని నివేదికలో వెల్లడించారు. ఇదిలా ఉండగా 6 వారాల లోపల ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తు నివేదికను తమకి సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీని మానవహక్కుల కమిషన్ ఆదేశించింది. అయితే ఎఫ్ఐఆర్‌లో 17మందికి పైగా నిందితుల పేర్లు లేకపోవడం, దాడికి పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణలపై కమిషన్ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ సంఘటనలు రాజకీయ ప్రతీకారం, అధికార దుర్వినియోగం, ప్రజాస్వామ్య వాదాన్ని అణచివేయాలనే ప్రయత్నానికి నిదర్శనమని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

## పర్యావరణంపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పర్యావరణానికి మానవ జీవన వైవిధ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని తగ్గించేలా వనరులు సంరక్షణ పునర్వినియోగం రీసైక్లింగ్ ప్రాముఖ్యత పచ్చదనం పట్ల ప్రజలకు చైతన్యవంతులు కావాలని పలువురు పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా వర్సిటీ లా విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై లీగల్ సపోర్ట్ శనివారం అవగాహన కార్యక్రమాన్ని తుమ్మలు గుంట గ్రామంలో నిర్వహించారు. సేవ్ ఎన్జీవో డాక్టర్ శివాజీ, ఆదర్శ రైతు బాపన్న, అనంత లా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శారద అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మానవజాతి ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో ఒకటి పర్యావరణం కాలుష్యం వాతావరణ మార్పులన్నారు. అడవుల నరికివేత, పారిశ్రామికరణ, పట్టణీకరణ, ప్లాస్టిక్ వినియోగం, నీరు, గాలి, భూమి కాలుష్యం వంటి అంశాలు జీవనవైవిధ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పర్యావరణపరిరక్షణకు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజలు పచ్చదనం పట్ల ఆసక్తి పెంచాలన్నారు. మట్టి గణపతిని చమురు లేని పేపర్ బ్యాగ్‌ను పిల్లలు చేత తయారు చేయించారు. ఇందులో మహిళా వర్సిటీ ఎగ్జామ్స్ డీన్ పి.యం.ఉష మెంబర్ ప్రొఫెసర్ కె.అనురాధ, ప్రొఫెసర్. డా.టి.సీతాకుమారి, డా.సునీత కాణిపాకం, డా.ఇందిరా ప్రియదర్శిని, తుమ్మలగుంట స్కూల్ ప్రధానోపాధ్యాయులు భారతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**26 ఎర్రచందనం దుంగలు, ఒక కారు స్వాధీనం**

**బాడుగకు కార్లు ఇచ్చే వారికి టాస్క్ ఫోర్స్ ఎస్పీ హెచ్చరిక**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప డివిజన్ సీకేదిన్నే మండలం పరిధిలోని అటవీప్రాంతంలో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 26ఎర్రచందనం దుంగలు, ఒక కారును స్వాధీ నం చేసుకున్నారు. ఈ కారును సెల్ఫ్ డ్రైవింగ్ కోసం బాడుగకు తీసుకుని అందులో ఎర్రచందనం అక్రమ రవాణా చేయడం విశేషం. టాస్క్‌ఫోర్స్‌హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ ఎం.మురళీధర్ రెడ్డి టీమ్ శుక్రవారం సాయంత్రం నుంచి సీకే దిన్నే మండలంలోని మద్దిమడుగు ఫారెస్ట్ సెక్షన్‌లో స్థానిక అటవీ సిబ్బంది షకీల్ అహ్మద్, నారాయణరెడ్డితో కూంబింగ్ చేపట్టారు. కోలుములపల్లి సమీపంలో కొంతమంది వ్యక్తులు ఒక కారు వద్ద కనిపించారు. వారిని చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా వారు పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ముగ్గురిని పట్టుకో గలిగారు. ఆ పరిసర ప్రాంతాల్లో వెతకగా 26 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని అన్నమయ్య జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలు, కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. డిఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ వారిని విచారించగా ఆ కారును సెల్ఫ్ డ్రైవింగ్ కోసం బాడుగకు తీసుకుని వచ్చి అందులో ఎర్రచందనం స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ హెచ్చరిక కార్లు బాడుగకు ఇచ్చేముందు వారి పూర్తి వివరాలు తెలుసుకుని ఇవ్వాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అన్నారు. ఆ కార్లను ఎర్రచందనం అక్రమ రవాణాకు ఉపయోగించే పక్షంలో కారు యజమాని కూడా భాధ్యుడు అవుతారని, వారిపై కూడా కేసు నమోదు అవుతుందని హెచ్చరించారు.





జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|


### చెంగాళ్ళమ్మ ఆలయ చైర్మెన్ పదవి కోసమే నాపై అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..

## అట్రాసిటి కేసులు పెడుతున్నారు : అర్వభూమి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో వెలసి ఉన్న చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ అమ్మ వారిని దర్శించు కునేందుకు ఈనెల 15 తేదీన ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నాను. ఆలయ సిబ్బంది నాకు ఇవ్వవలసిన గౌరవాన్ని ఇచ్చి అమ్మవారి తీర్ద ప్రసాదాలను అందజేశారని చెంగాళ్ళ ఆలయ వంశస్తుడు ఆలయ ధర్మకర్త అర్వ భూమి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ నేను గుడికి వచ్చిన విషయాన్ని పసికట్టిన తెలుగు దేశం పార్టీ నాయుకుడు చెంగాళ్ళమ్మ ఆలయ ఛైర్మెన్ పదవి కోసం నా మీద దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి ద్వార నన్ను అడ్డు తొలిగించు కునేందుకు నాపై అక్రమంగా అట్రాసిటి కేసుపెట్టి నన్ను భయభ్రాంతులకు గురిచేస్తూ వారు సునకానందం పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నా మీద కేసు పెట్టిన వ్యక్తికి నాకు ఏలాంటి ముఖ పరిచియాలుకూడ లేవని అన్నారు. నేను చెంగాళ్ళమ్మ మీద ఒట్టేసి చెపు తున్నా ఇదంతా పదవి కోసమే నా పై తప్పుడు కేసులు పెటుతున్నారని అర్వభూమి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నన్ను ధర్మకర్తగా రాష్ట్ర దేవాదాయశాఖ ప్రకటించిందని దానిని కాదు అనే హక్కు ఎవరికి లేదన అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోట పోలూరు గ్రామానికి చెందిన దివంగత నేత ఇస నాక హర్షవర్దన్ రెడ్డి రంగ ప్రవేశం చేసి నన్ను అడ్డు తొలిగించు కునేందుకు నాపై దళితుడు చేత అట్రాసిటి కేసు పెట్టించి నా మీద కేసులు ఉన్నాయని నేను అనర్హు డని సాకుతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రాష్ట్ర మంత్రిగా ఉన్న ఆనం రామ నారాయణ రెడ్డి అండదండలతో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న పొన్నాలలక్షమయ్య ద్వారా కొత్తగా ఆదేశాలు జారి చేయించుకుని అడ్డదారిలో ఆలయ కమిటీ ఛైర్మెన్‌గా హడావడిగా ప్రమాణా స్వీకారం చేయడం జరిగిందని అన్నారు. అప్పుడు కూడ నేను మానశికంగా భాధ పడ్డాను. ఆయన హయాంలో ఆలయ ప్రాంగణంలో రాజకీయ చర్చలు తప్పా ఆలయ అభివృద్ధి మాత్రం జరగ లేదు శ్రీ చెంగాళ్లమ్మ తలుచు కుంటే ఎంతటి వారైన చేసిన పాపాలు ఇక్కడే అనుభవించే విదంగా ఆమె వేసే శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

**దువ్వూరు సేవలు మరువలేనివి... అర్వ భూమి**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెంగాళ్ళమ్మ ఆలయ కమిటీ ఛైర్మెన్‌గా ఉన్నంత కాలం ఆలయ అభివృద్ధి కోసం తమసొంత నిధులతో ఆక్రమణలో ఉన్న ఆలయ భూములను స్వాధీనం కావాలంటే చిన్న విషయం కాదు అలాంటి దాన్ని న్యాయబద్దంగా వారితో మాట్లాడి వారి స్వాదీనంలో ఉన్న 20 ఎక రాల భూమిని స్వాధీనం చేసు కోవడం జరిగింది. అదే విధంగా ఆయన హయాంలో చెంగాళ్ళమ్మ తిరునాళ్ళు ఎన్నడులేని విధంగా అంగరంగ వైభవంగా జరిపించారు. అలాంటి వ్యక్తులు ఎన్నిసంవత్సరాలైనా ఛైర్మెన్‌గా కొనసాగితే ఆలయం అభివృద్ధి చెందు తుంది అన్నదే నా యొక్క అభిప్రాయం. అప్పుడు నా మీద అలాంటి తప్పుడు కేసులు పెట్టి పదవులు పొందారు నామీద పెట్టిన తప్పుడు కేసులు కూడ తప్పి పోయాయని అన్నారు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు నాపై పెట్టించిన అక్రమ కేసు నిలబడదని అంతా చెంగాళ్ళమ్మ చూసు కొంటుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. అదే విధంగా 300 సంవత్సరాలుగా అర్వ భూమి వంశస్తులు చెంగాళ్ళమ్మ ఆలయ ధర్మకర్తలుగా వ్యవహరించారని అన్నారు. 1960లో ఆలయాన్ని దేవాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా సూళ్లూరు ప్రాంతానికి చెందిన అరవ భూమి చంద్రారెడ్డి ధర్మకర్తగా ఉన్నారని చెప్పారు అది కూడ ఏలాంటి కమిటీ లేని ధర్మకర్తగా ఉండం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆయన రక్త సంబదికుడిగా నాకు ఉన్న ఆదాలతో 2008న నాకు గుంటూరుకి చెందిన డిప్యూటీ కమీషనర్ తనను దీర్గకాలికి ధర్మకర్తగా గుర్తించి తగిన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## ఘనంగా టంగుటూరి జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్సిటీ ఏర్పాటుకు కృషి చేసిన టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి శనివారం ఎస్వీయూలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలనా భవనం ఎదుటగల స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎస్వీయూ 1954లో రూపకల్పన చేసి మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య పద్మావతి, ఆచార్య శ్రీనివాసులు, ఇంజనీర్ తాండవకృష్ణ, నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, సెక్రటరీ సుబ్రమణ్యం, సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భాగ్యమ్మ భౌతికకాయానికి నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే మురళీమోహన్

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** మండలం, తిమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు, తిమ్మరెడ్డిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు ఆర్.రాజేంద్ర నాయుడు తల్లి గారైన రాశినేని భాగ్యమ్మ మృతిదేహానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళ్ళు అర్పించారు. శనివారం రాజేంద్ర నాయుడు నివాసానికి చేరుకున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ భాగ్యమ్మ మృతిదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం రాజేంద్ర నాయుడును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలం వెలుగు కార్యాలయంలో ఉల్లాస్



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండల వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ అక్షరాంధ్ర వాలంటీర్ల శిక్షణ కార్యక్రమాన్ని ఏపిఎం కవిత మరియు ఉపాధి హామీ ఏపీవో కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 1850 చదువురాని మహిళాలను గుర్తించి 185మంది వాలంటీర్ల ద్వారా మండలంలో చదువురాని మహిళలకు వంద రోజులు మార్చిలోగా చదువు నేర్పించి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు 185 మంది వాలంటీర్లలో 90 మంది వాలంటీర్లకు అడల్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ , వెలుగు డిపార్ట్మెంట్ , జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ సంయుక్తంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఏపీఎం కవిత ఏ పీ ఓ కిరణ్ సిసి లు, ఉపాధి హామీ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హక్కులకు ఎస్టియు ఉద్యమాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం–ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గం ఆదివారం ఎస్టియు భవన్ తిరుపతిలో జరుగుతుందని ఎస్ టి యు నేత జి మురళి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి డివిజన్ పరిధి 5 మండలాలు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బిఎన్ కండ్రిగ, కెవివి పురం, వరదయ్య పాలెం ఎస్టియు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి ఎస్ టి యు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ కన్వీనర్లు, మండల శాఖలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కాగలరు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించాలని, 12 వ పీఆర్సీ ఏర్పాటు చెయ్యాలని, ఏకీకృత సర్వీస్ కోసం కమిటీ నియమించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించడం జరుగుతుంది అని తెలిపారు.



## కామ్రేడ్ సురవరం మృతి తీరని లోటు



**గూడూరు, మేజర్‌న్యూస్:** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతిపై పట్టణ సిపిఐ కార్యాలయంలో నివాళులు అర్పించారు. శనివారం దుయం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీకి ఆయన సేవలను కొనియాడారు. ఆయన మృతితో పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.

**ఒంగోలుకు తరలిని నాయకులు:** పేద ప్రజల హక్కుల సాధనకై ఒంగోలులో నిర్వహించనున్న సిపిఐ 28 మహాసభలకు నాయకులు తరలి వెళ్లారు. నేటి నుండి మూడురోజులపాటు జరగనున్న మహా సభల్లో పాల్గొననున్న తెలిపారు. గూడూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాసభల్లో పాల్గొనేందుకు తరలి వెళ్లారు.

## ఆత్మహత్యా యత్నం నుంచి రక్షించిన పోలీసులు

**యాదమరి మేజర్ న్యూస్:** ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నానని చెప్పిన ఓ మహిళను స్థానిక పోలీసులు రక్షించారు. ఎస్సై ఈశ్వర్ కథనం మేరకు మండలంలోని రసూల్ నగర్కు చెందిన జబీర్ కుమార్తె నగిన(25) కుటుంబ కలహాలతో మూడు సంవత్సరాల వయస్సు గల తన కుమారుని తీసుకుని ఇంటి నుంచి వెళ్ళిపోయింది. అయితే తాను తిరుపతిలోని రైల్వే ట్రాక్ పై ఉన్నన్ని ఆత్మహత్య చేసుకోబోతున్నానని తన తండ్రికి చరవానీలో తెలిపింది. వెంటనే ఈ విషయాన్ని బాధితురాలు తండ్రి యాదమరి పోలీసులకు సమాచారం ఇచ్చారు.స్పందించిన పోలీసులు సాంకేతికతను ఉపయోగించి ఆమె ఎక్కడ ఉందో తెలుసుకున్నారు.తిరుపతిలోని రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమెకు మనోధైర్యం కల్పించి రక్షించి తమ కుటుంబ సభ్యులకు అప్పగించారు.



# వినాయక సాగర్‌లో సమస్యలు పరిష్కరించండి

**- లేకుంటే ఆందోళనకు దిగుతాం**
**- తిరుపతి నగరపాలక సంస్థ అధికారులకు కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక**
**- రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తాం**
**- నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ హామీ**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి వినాయక సాగర్లో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని వాటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని లేకుంటే తాము ఆందోళనకు దిగుతామని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నగరపాలక సంస్థ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో వినాయక చవితి సంబరాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనాలకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది నగరంలో యువత, ప్రజలు వినాయక విగ్రహాలను కొలువు తీర్చి ప్రత్యేక పూజలు చేయడం ఏడాదికి ఏడాది పెరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 27న వినాయక చవితికి పోలీసుల అనుమతితో నగరంలో వివిధ ప్రాంతాల్లో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను కొలువుజేర్చి పూజలు చేయడానికి ప్రజల సిద్ధమయ్యారన్నారు. వందల సంఖ్యలో వచ్చే వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే కోనేరు పూడిక తీయడంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది వినాయక విగ్రహాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నిమజ్జన కోనేరులో పూడిక తీయకుండానే నీటిని నింపేశారని తెలిపారు. నిమజ్జన సమయంలో తాము తెచ్చిన విగ్రహాలు నీటిలో పూర్తిగా మునగకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు. ఇప్పటికైనా నిమజ్జన కోనేరు పూడికతీతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నేతలు అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల్లోగా ఈ సమస్యలన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అలాగే పార్కులో పచ్చదనం పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, లైట్లు ఏర్పాటు చేస్తామని, చెరువు నుంచి దుర్గంధం రాకుండా చర్యలు చేపడతామని, దెబ్బతిన్న వ్యాయామ పరికరాలు, పిల్లల ఆట వస్తువులను తనిఖీ చేసి పాడైన వాటిలో కొత్తవి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కూడా హామీ ఇచ్చారు. అదనపు కమిషనర్ సానుకూల స్పందన పై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కళంధర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల లోకేష్, జిల్లా ఎస్టి విభాగం అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శులు తలారి గోపీచంద్, కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు గొడుగుచింతల గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, కేకేసి తిరుపతి అధ్యక్షులు దాసరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నయ వంచన చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- వైఎస్ఆర్ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎం సి విజయానంద రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చకుండా ప్రజలను నయవంచన చేస్తున్నదని వైఎస్ఆర్సిపి చిత్తూరు నియోజకవర్గ కన్వీనర్ ఎంసీ విజయానంద రెడ్డి తెలిపారు. శనివారం చిత్తూరు నగరంలోని 44వ డివిజన్లో రీ కాలింగ్ చంద్ర బాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమం వార్డ్ ఇంచార్జి అల్తాఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసి విజయానంద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ముఖ్యంగా తల్లికి వందనం అర్హులైన వారికి ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఉచిత గ్యాస్ సిలిండర్, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహిళలకు ఆడబిడ్డ నిధి కింద సంవత్సరానికి 18 వేల రూపాయల ఇస్తామని మోసం చేశారన్నారు. అలాగే రైతు భరోసా, ఆరోగ్యశ్రీ, వంటి వాటికి నిధులు ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ హామీలను తెలుసుకొని కూటమి నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. తాము ప్రజల పక్షాన ప్రజల సంక్షేమం కోసమే వారికి అండగా ఉంటామని తెలిపారు. వైసీపీ నాయకుల అల్తాఫ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి గత వైసిపి ప్రభుత్వం లో ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, ముఖ్యంగా చిత్తూరు ప్రజలకు వ్యాపారాలు చేసుకోవడానికి గేటు ఫీజులు చెల్లించారన్నారు. అదేవిధంగా పాఠశాలలకు కావలసినటువంటి అనేక సౌకర్యాలు తో పాటు ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు అందించారన్నారు, ముఖ్యంగా నీవా నది లో వరదలు వచ్చినప్పుడు నిత్యవసర సరుకులతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారున్నారు. ప్రతి పండక్కి తన వంతు సహాయంగా నిత్యవసర సరుకులు ఉచితంగా దుస్తులు పంపిణీ చేసిన ఘనత నియోజకవర్గ మన విజయానంద రెడ్డి అన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించి ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోరే ఆయనకు ఎల్లవేళలా తామంతా అండగా ఉంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు కేపీ శ్రీధర్ ,రాష్ట్ర మొదిలియార్ సంఘం అధ్యక్షులు జ్ఞాన జగదీష్ ,రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు విజయసింహ రెడ్డి ,టౌన్ ఉపాధ్యక్షులు నౌషాద్ ,కో ఆప్షన్ మెంబర్ అను స్థానిక నాయకులు అల్తాఫ్,మురగ దాస్,నవాజ్, గౌస్, గాఫ్ఫూర్, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయక స్వామి ఆశీస్సులతో 1500 విగ్రహాలు పంపిణీకి సిద్ధం

**- వినాయక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ టి సురేంద్ర కుమార్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిత్తూరు, తిరుపతి, నెల్లూరు ఉమ్మడి జిల్లాలు వినాయక చారిటబుల్ ట్రస్ట్ అధినేత సురేంద్ర కుమార్ రెడ్డి శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర కుమార్ మాట్లాడుతూ.. నేను1995 సంవత్సరం 5 విగ్రహాలతో ప్రారంభించి ఈరోజు 1500 విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నేను ఆ వినాయక స్వామి అనుగ్రహం ద్వారా ఈరోజు నా వ్యాపారంలో వచ్చే లాభాలను వివిధ గ్రామాలకు వినాయక స్వామి విగ్రహాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నానని తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఈనెల 25 వతేది శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దాదాపు 1500 విగ్రహాలను తమ ట్రస్టు ద్వారా ఉచితంగా సంబంధిత గ్రామలు వినాయక చవితి కమిటీ భక్తులకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం వినాయక చవితి కమిటీ సభ్యులు, నియోజకవర్గంలో విగ్నేశ్వరుని భక్తులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం పత్రిక విలేకరులు తప్పనిసరిగా హాజరై తాను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో గోపి, తిరుమల తిరుపతి ప్రచార రథం సభ్యుడు రాజ్ కుమార్, అవధూత పేపర్ ఎడిటర్ ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి పట్టణంలో పోలీసులు కవాతు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో సాయంత్రం శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో పట్టణంలో నాలుగు మాడ వీధులలో పోలీసు కవాతు నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాబోయే వినాయక చవితి పండుగ కార్యక్రమంలో వినియోగించే డీజే సిస్టంలు,



ఊరేగింపులు, చాలా క్రమశిక్షణతో జాగ్రత్తతో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు, ప్రజలు, అప్రమత్తతో వ్యవహరించాలని కోరారు. ప్రమాదాలకు హాని చేకూర్చే విధంగా నడుచుకోకూడదని అని తెలిపారు. ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## హేమలత మృతికి కారకులైన వారిని అరెస్ట్ చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వరకట్నపు వేధింపులు భరింపలేని హేమలత బావిలో దూకి



ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై నిందితులను అరెస్టు చేయాలని కొండకిందపల్లి గ్రామస్తులు శనివారం వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొండ కింద పల్లి గ్రామానికి చెందిన హేమలతకు జాండ్లపేట గ్రామానికి చెందిన నరేష్‌తో సుమారు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహం అయిన ఆరు నెలల నుండి వరకట్న వేధింపులకు గురి అయ్యేది. దీనిని భరించలేకుండా 2025 మే 1న హేమలత బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దీనిపై కుటుంబ సభ్యులు సరైన దర్యాప్తు జరిపించాలని పట్టు పట్టారు. హేమలత అన్న చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు అసలు నిందితులను అరెస్టు చేపించాలని పెద్ద ఎత్తున గ్రామస్తులు వెదురుకుప్పం పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. నిందితులను అరెస్టు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

## స్వయం సహాయక సంఘాలు అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలంలోని మన్నసముద్రం గ్రామంలో గ్రామ సమైక్య వార్షికోత్సవం మహాసభ జరిగింది. గ్రామంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులు, సీసీ, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నసముద్రం గ్రామ సమైక్యకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు అందరికి చదివి వినిపించడం జరిగింది. గ్రామసమైక్యలో ఎక్కువ పొదుపు



చేసుకున్న సంఘాలకు, సంఘాలకంటే బాగా పొదుపును పెంచుకుంటూ ఆదర్శంగా నిలిచిన స్వయం సహాయక సంఘాలకు, సీసీని శాలువాలతో సన్మానించి గౌరవించారు. ప్రతి సంవత్సరం అన్నీ సంఘాలు పోటీపాడుతూ సక్రమంగా పొదుపును పెంపొందించుకుంటూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని పార్టీలకు అతీతంగా సర్పంచ్, వైసీపీ నాయకుడు తాళ్లపాక నాగార్జున రెడ్డి, టీడీపీ నాయకులు తాళ్ల పాక సుధాకర్ రెడ్డి, సదాశంకర్ నాయుడు పాల్గొన్నారు.

## అర్హులకు న్యాయం చేయండి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని బోగస్ పింఛన్ల పేరుతో అర్హులకు అన్యాయం చేయడం తగదని న్యాయం చేయాలని తొలగించిన పింఛన్దారులు వాపోతున్నారు. గతంలో ప్రత్యేక ప్రతిభావంతుల పింఛన్లను అందుకుంటున్న లబ్ధిదారులలో కొంతమంది తప్పుడు ధృపత్రాలతో పింఛన్లు అందుకుంటున్న వారిని మాత్రమే తొలగించకుండా అసలైన లబ్ధిదారులను తొలగించడం భావ్యం కాదన్నారు పాత వేప గ్రామానికి చెందిన పరుశురాం రెడ్డికి పుట్టుకతోనే మూగ చెవుడు కానీ గతం గతంలో వైద్య నిపుణులు నూరు శాతం వికలత్వ సర్టిఫికెట్లను మంజూరు చేయగా ప్రస్తుతం రివెరిఫికేషన్ చేస్తున్న వైద్య నిపుణులు కేవలం 13 శాతం మాత్రమే వేయడం వైద్యాధికారుల నిర్లక్ష్యానికి పరకాష్ఠ అన్నారు వైద్యాధికారుల నిర్లక్ష్యానికి అర్హులు పింఛన్లు రాకుండా బలవుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి నిజమైన అర్హులకు పింఛన్లు అందజేతట్లు చర్యలు చేపట్టాలన్నారు.

## నేటి పిల్లలే రేపటి శాస్త్రవేత్తలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పిల్లలలో సైన్స్ పట్ల ఆకర్షణ పెంచి మూఢనమ్మకాలు గురించి పూర్తి అవగాహన కల్పించడానికి జన విజ్ఞాన వేదిక చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మిఠాయి యుగంధర్ బాబు వండర్ సైన్సు మ్యాజిక్ ప్రదర్శనను బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించారు. తలపై మంట పెట్టడం నోట్లో శూలం గుచ్చుకోవడం నోట్లో లింగం తీయడం ఇలాంటివన్నీ ప్రదర్శించి వాటి వెనుక ఉన్న సైన్సును విద్యార్థులకు వివరిస్తూ



పిల్లలు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక సభ్యులు వెంకటరమణ కూడా కొన్ని మ్యాజిక్ ఐటమ్స్ ప్రదర్శించారు. గిరిధర మూర్తి అభ్యుదయ గీతాలు ఆలపించారు. పిల్లలు చురుగ్గా పాల్గొని చివరన వాళ్ళ అభిప్రాయాలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. శ్రీపురం సీతారామయ్య, ఇతరులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

## వినాయక మహోత్సవానికి అన్ని శాఖలు ఏర్పాట్లు పూర్తి

**కన్వీనర్ సామంచి శ్రీనివాస్**

**5వ రోజు, 9వ రోజు నిమజ్జనోత్సవానికి మండప నిర్వాహకులు అన్ని విధాలుగా సంసిద్ధులు కావాలి**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** హిందువుల ప్రధాన పండుగ వినాయక చవితిను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. శనివారం ఉదయం కమిటీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం వినాయక నిమజ్జనోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఏర్పాట్లు పూర్తయ్యే దశలో ఉన్నాయని తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన నీటిని చెరువుల్లో నింపే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని ఆయన వివరించారు. అధికారిక సమన్వయ కమిటీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, మండపాలలో ప్రతిష్ఠించిన విగ్రహాలలో 90 శాతం విగ్రహాల నిమజ్జనం ఆగస్టు 31వ తేదీ రాత్రి 12 గంటలలోపు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. 5వ రోజు, 9వ రోజు నిమజ్జనోత్సవం నిర్వహించుకునే మండప నిర్వాహకులు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. 11వ రోజు 9వ రోజు నిమజ్జోత్సవం మండప నిర్వాహకులు ఐదవ రోజు తొమ్మిదవ రోజుకు సంసిద్ధులు కావాలని కోరారు. ప్రజలు తాము ప్రతిష్ఠించిన విగ్రహాలను ఈరెండు రోజుల్లో నిమజ్జనం చేసుకోవడానికి అనువైన సౌకర్యాలు కల్పించబడ్డాయని తెలిపారు. వినాయక సాగర్, చెన్నాయగుంట చెరువు, దామినేడు చెరువు వద్ద నిమజ్జనానికి ప్రత్యేక మార్గాలు నిర్ధారించబడ్డాయని, ఈ మార్గాల్లోనే రావాలని మరియు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్.సి. మునికృష్ణ, నవీన్ కుమార్ రెడ్డి, ఊకా విజయ్ కుమార్, ఎస్‌విఎం వెంకటేష్, చెన్నం నవీన్, హేమ కిరణ్, మల్లకొపు శేఖర్, స్మార్ట్ బుజ్జి, భాస్కర్ నాయుడు, వాసు, దీనవరప్రసాద్, రవి, అనిల్ చంద్ర, దీపక్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి అవతారంలో శనిభగవాన్ దర్శనం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని యాభై రాళ్ల మరవ వద్ద ఉన్న శనీశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా శనిభగవానుడికి ఆంజనేయ స్వామి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు విశేష పూజలు చేశారు. ఉదయం పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ



కమిటీ వారు స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్లు పొందాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ 18వ తేదీ నుండి ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు ఈ అడ్మిషన్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాలలో బిఎ, (రాజనీతి శాస్త్రం ఉర్దూ) బీకాం, బీకాం కంప్యూటర్స్ బిబిఏ, బీఎస్సీ, (రసాయన శాస్త్రం, మ్యాథ్స్, భౌతిక శాస్త్రం, జువాలజీ, వృక్ష శాస్త్రం)బి – ఒకేషనల్ హార్టికల్చర్, డిఎహెచ్, మొదలగు కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కళాశాలలో కార్పొరేట్ కళాశాలల కంటే మెరుగైన సదుపాయాలు ఉన్నాయన్నారు. కావున విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే అడ్మిషన్లు పొందాలని తెలిపారు. సందేహాల నివృత్తికి బిఎ 94419 14067, బీకాం, బిబిఏ 9493572319, బీఎస్సీ 7989886970 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**పలమనేరు మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర(ఎస్ఏఎస్ఏ)లో భాగంగా ప్రతినెల మూడవ శనివారం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించవలెనన్నారు. ఈ మాసం మూడవ శనివారం సెలవు రోజు అయినందువలన నాలుగవ శనివారం 23వ తేదీ ఉదయం 10 గంటలకు మాన్‌సూన్‌హైజన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ పురపాలక సంఘ కార్యాలయము నుండి గంగమ్మ గుడి వీధి, జవిలి వీధి, అంబేద్కర్ సర్కుల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి యొక్క వార్డు పరిధిలో కూడా ఆ యొక్క వార్డ్ సచివాలయ, గౌరవ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితుల దృష్ట్యా దోమల పెరుగుదల నివారించడం నీటి నిల్వల ద్వారా సంక్రమించే వ్యాధులు(కలరా, టైఫాయిడ్, విరోచనాలు) వర్షాకాలము ద్వారా సక్రమించే వ్యాధులు వచ్చు ప్రమాదాల నివారణ సూచనలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఇందిరా, మెప్మా, సీఎం ఎం, బాబా, మెప్మా సిఓలు జగదీష్, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది. మహిళా సంఘ సభ్యులు, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు సిద్దయ్య, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య పాల్గొన్నారు.



## మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయం సాధనలో రిజర్వేషన్లు కీలకమని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ చెరిపేయరాదని స్పష్టం చేస్తూ సూళ్లూరుపేటలో శనివారం మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిబజారు పుర వీధులలో నుండి బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని భారత రాజ్యంగా నిర్మాత దళితులు ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు మాలల ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ






మాలల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఆరులక్షల మంది ఉద్యోగులు ప్రభుత్వాన్ని గద్దె దించగలిగితే 40 లక్షల మాలలు ప్రభుత్వాల తలరాతలు మార్చగలరని హెచ్చరించారు. తిరుపతి జిల్లా ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యువకుడు అంబేద్కర్ ఆలోచనలను తమ జీవన విధానంలో ఆచరించాలని డీఎస్సీలో, గురుకుల పాఠశాలల్లో రిజర్వేషన్ (మాల కులాన్ని) అమలు తప్పనిసరిగా కొనసాగాలని, రిజర్వేషన్ వ్యవస్థ కేవలం హక్కు మాత్రమే కాదు, అది వెనుకబడిన తరగతుల భవిష్యత్‌కు అస్త్రం అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని దళిత సంఘాల నాయకులు, దళితులు, పెద్దలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏకు 6 ఐఎస్ఓ సర్టిఫికేషన్స్

## నాణ్యతా ప్రమాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది.. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్‌రావు





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో శనివారం ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ డైజేషన్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని ఉప కులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎస్ ఓ బృందం సభ్యులు యూనివర్సిటీలోని అన్ని విభాగాలను, ఇంజినీరింగ్ కళాశాల, ఓటీపి ఆర్ఐలో అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి తమ సూచనలను, సలహాల ను అందజేశారు. ఈ సందర్బంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయానికి 6 నాణ్యత ప్రమాణాల ఐ ఎస్ ఓ సర్టిఫికెట్స్ రావడం ఎంతో గర్వకారణ మని తెలిపారు. ఈ నాణ్యత ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరిపైన ఉందని తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి మనం అందరు కృషి చెయ్యాలని తెలిపారు. నాణ్యమైన ప్రమాణాలతో ఉన్నత విద్యలో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలపాటి శివయ్య హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మాట్లాడుతూ.. జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం నాణ్యత ప్రమాణాలను పాటిస్తోందని కితాబు ఇచ్చారు. మరిన్ని నాణ్యమైన ప్రమాణా లను మెరుగుపరుచుకోవడానికి తగు సూచన లను, సలహాలను ఇవ్వడం జరిగినదని తెలిపారు. మా సంస్థ ఇంటర్నేషనల్ అక్రిడియేషన్ సిస్టం కి అనుబంధం అని తెలిపారు. ఈ సందర్బంగా ఎ. శివయ్య చేతులమీదగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి కి సర్టిఫికేషన్ పత్రాలను అందజేశారు. ఇందుకు సహకరించిన ఐ క్యు ఏ సి డైరెక్టర్ ఆచార్య ఆర్. పద్మ సువర్ణ, కోఆర్డినేటర్లు ఆచార్య టి. నారయణ రెడ్డి, ఆచార్య దిలీప్ కుమార్‌కి ప్రేత్యేక అభినందలు తెలుపుతూ.. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి. వి. సుబ్బారెడ్డి, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, హెచ్ ఓ డి లు, అన్ని విభాగాల డైరెక్టర్లకు డిఆర్, ఏఆర్‌లకు ఈ సర్టిఫికెట్స్ రావడానికి సహకరించిన భోధన, భోధనేతర సిబ్బంది అందరికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య , ఉపకులపతి ఓ ఎస్‌డి ఆచార్య ఎం. దేవన్న ప్రత్యేక అభినంద నలు తెలుపుతూ ముందు ముందు ఇదే విధమైన పని విధానంతో యూనివర్సిటీ సర్వతోముఖాభి వృద్ధితో సహకరించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఐ ఎస్ ఓ ఆడిట్ నుంచి మౌనిక, ఉమాదేవి, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, డి ఆర్ లు, ఏఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం...

**గుడిపల్లి మేజర్ న్యూస్:** ద్రవిడ విశ్వవిద్యాలయంలో జానపద విజ్ఞాన మరియు గిరిజన అధ్యయన శాఖ అధ్యక్షులు ఆచార్య శ్యామల ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా ఆచార్య బిరుదురాజు రామరాజు స్మారక ఉపన్యాస కార్యక్రమం శుక్రవారం నాడు జరిగింది. బెంగళూరు లోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీలోని సోషల్ సైన్సెస్ అధ్యాపకురాలుగా పని చేస్తున్న అమ్మెల్ షెరాన్ 'యూనివర్సిటీ అండ్ ది మేకింగ్ ఆఫ్ కల్చరల్ మెమోరీ' అన్న అంశం పై కీలకోపన్యాసం చేస్తూ జానపద అన్న పదం గ్రామీణ, ఆదివాసీ, పట్టణ సమూహాలన్నింటినీ ప్రతిబింబిస్తుందని జానపద విజ్ఞాన పరిశోధనలు అంతఃశాస్త్ర విధానాలను అవలంబిస్తూ ఆర్గ్యుమెంటేటివ్ గా ఉండాలని ఆత్మలపై జరిగిన పగిశోధనలను, గ్రంధాలను, చలన చిత్రాలను ఉదాహరణలుగా వివరించారు. ఈ సంధర్బంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ప్రొ.వి.కిరణ్ కుమార్, ఆచార్య బిరుదురాజు రామరాజుగారు జానపద విజ్ఞానానికి అందించిన సేవలను కొనియాడారు. ఆచార్య శ్యామల 'ఫోక్ లోర్' అన్న పదాన్ని మొదటిసారిగీ 1846 లో విలియం.జె.థామ్స్ 'ది ఏథినియమ్' మ్యాగజైన్ లో ప్రస్తావించారని, 1960వ సంవత్సరం నుండి యునెస్కో ప్రపంచ జానపద విజ్ఞన దినోత్సవాన్ని జరుపుకుంటోదని ఈ సందర్భంగా ఈ స్మారక ఉపన్యాస ధర్మనిధిని ఏర్పాటు చేసిన ప్రొ. పులికొండ సుబ్బాచారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రొ. ఎం.ఎన్. వెంకటేశ, డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమన్ అండ్ సోషియల్ సైన్సెస్ మట్లాడుతూ కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాలలో జరిగిన జానపద పరిశోధనలకు మొదటితరం పరిశోధకులు చేసిన సేవలను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పడు మండలం మన్న సముద్రం గ్రామంలొ గ్రామ సమైక్య వార్షికోత్సవం మహాసభ జరిగింది. గ్రామంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులు, సీసీ, గ్రామ పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్ లు, రాజకీయ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నసముద్రం గ్రామ సమైక్యకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు అందరికి చదివి వినిపించడం జరిగింది. గ్రామ సమైక్యలొ ఎక్కువ పొదుపు చేసుకున్న సంఘాలకు, సంఘాలకంటే బాగా పొదుపును పెంచుకుంటూ ఆదర్శంగా నిలిచిన స్వయం సహాయక సంఘాలకు, సీసీని శాలువాలతో సన్మానించి గౌరవించడం జరిగింది. ప్రతి సంవత్సరం అన్నీ సంఘాలు పోటీపాడుతూ సక్రమంగా పొదుపును పెంపోందించు కుంటూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని పార్టీలకు అతీతంగా గ్రామ పంచాయతీ సర్పంచ్, వైసీపీ నాయకుడు తాళ్లపాక నాగార్జున రెడ్డి, టీడీపీ నాయకులు తాళ్ల పాక సుధాకర్ రెడ్డి, సదాశంకర్ నాయుడు పాల్గొన్నారు.

## మొండి గోడలకే పరిమితమైన అదనపు భవన నిర్మాణం



**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు మండలం పుదుకుప్పం జడ్పీ తమిళ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రారంభమైన అదనపు భవన నిర్మాణం మొండి గోడలకే పరిమితమయ్యాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపడ గదులు లేకపోవడంతో గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు రెండో విడతలో అదనపు గదుల నిర్మాణానికి దాదాపు 24 లక్షల రూపాయలు మంజూరైనట్టు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణాన్ని స్కూల్ పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పునాదులు పూర్తి చేయడంతో పాటు పిల్లర్స్ నిర్మాణం కూడా చేపట్టి పూర్తి చేయడం జరిగింది. దీంతో భవన నిర్మాణాన్ని పూర్తి చేయకనే సంబంధిత గుత్తేదారులు చేతులుఎత్తేసారు. దీంతో పాఠశాల అదనపు భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఇప్పటివరకు భవన నిర్మాణానికి దాదాపు 16 లక్షల రూపాయలు ఖర్చుయినట్టు సమాచారం. భవన నిర్మాణ పనులు ఏడాదిన్నర కావస్తున్న ఇప్పటివరకు దీన్ని పూర్తి చేయడానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు చొరవ చూపక పోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల అదనపు భవన నిర్మాణ పనులు మొండి గోడలకే పరిమితమై దర్శనమిస్తున్నాయి. ఈ అదనపు భవన నిర్మాణం పూర్తి అయితే విద్యార్థులు కూర్చొని పాఠ్యాంశాలను వినడానికి సౌకర్యం ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్తున్నారు. అయితే భవన నిర్మాణం ఆగిన సంబంధిత విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం విమర్శలకు దారిచేస్తోంది. దీనిపై జడ్పీ తమిళ ఉన్నత పాఠశాల హెచ్ఎం రూపస్న వివరణ కోరగా తాను బదిలీపై వచ్చి ఇటీవల బాధ్యతలు చేపట్టానని, భవన నిర్మాణానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి పాఠశాల అదనపు భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చొరవచూపుతానన్నారు. ఏది ఏమైనా పుదుకుప్పంలో మొండి గోడలకే పరిమితమైన అదనపు భవన నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి సంబంధిత ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పాఠశాల విద్యార్థులకు విద్యసామాగ్రి వితరణ



**యాదమరి మేజర్ న్యూస్** పెరుమాళ్ళపెంట పెడకంటి గ్రామస్తులైన రూప,ప్రేమ్ దంపతులు సుమారు5వేల రూపాయలు గల విద్యాసామాగ్రిని (రైటింగ్ ప్యాట్స్,పెన్నులు,పెన్సిల్స్, ఇంగ్లీ కాపీ రైటింగ్ పుస్తకాలు శనివారము పెరుమాళ్ళపెంట మోడల్ ప్రైమరీ స్కూల్ నందు 35మంది విద్యార్ధులకు అందజేసినట్లు హెచ్.యం. సి రమేష్ తెలియజేసినారు. కార్యక్రమం లో భాగం రఘునాధ రెడ్డి ఈ రోజు శుభ తిధి భోజనంలోభాగంగా విద్యార్ధులకు స్వీట్స్అంద జేసినారు. దాతలు మాట్లాడుతూ విద్యా ర్ధులు చిన్నతం నుంచి క్రమ శిక్షణతో ఉంటే మంచి పౌరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది అని అన్నారు. రూప,ప్రేమ్ దంపతులను హెచ్.యం. రమేష్ ,ఉపాధ్యయులు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో టీచర్స్ మోహన్ కుమార్,నాగరాజశెట్టి,మూర్తి, విద్యాకమీటి సభ్యులు,అంగన్వాడి సిబ్బంది ధనలక్ష్మి,నీరజ,మలేశ్వరి,వసంత విద్యార్దులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి: సీఐ సుబ్బారాయుడు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితిని పురస్కరించుకుని బహిరంగంగా విగ్రహాలు ఏర్పాటు చేసే వారు,ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు పొందాలని ఎస్ పి మణికంఠ చందోల ,డీఎస్పీ ప్రభాకర్ ఆదేశాల మేరకు సీఐ సుబ్బారాయుడు శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సూచించారు. ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ విధానంలోనూ దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందవచ్చని తెలిపారు. నిమజ్జనంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించి, ప్రశాంతంగా పండుగను నిర్వహించుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ హరిప్రసాద్, ఏపీ ఎస్పీడీసీఎల్ పుంగనూరు ఏడి శ్రీనివాసులు, ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు .మున్సిపల్ అధికారులు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## చవితి ఉత్సవాలకు పర్మీషన్ తీసుకోవాలి

**– వాకాడు ఎస్సై నాగబాబు**



**వాకాడు మేజర్‌న్యూస్:** మండలంలో ఈనెల 27వ తేదీ జరిగే వినాయక చవితి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకొని సంతోషంగా పండుగను జరుపుకోవాలని వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు పిలుపునిచ్చారు. శనివారం వాకాడు పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకొని ఇంటిల్లిపాది సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే నిర్వాహకులు కమిటీలు వేసుకుని అలాంటి అవకతవకలు పొల్పడకుండా చవితి ఉత్సవాలను చేసుకోవాలన్నారు, నిర్వాహకులు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాలన్నారు, ఉత్సవాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం కార్యక్రమాలను కూడా ఏర్పాట్లు చేశామని అన్నారు, తూపిలి పాలెం లోని బంగాళాఖాతంలోనే వినాయక విగ్రహాలను నిమజ్జం చేయాలని ఎస్సై నాగబాబు భక్తులకు సూచించారు, వినాయక నిమజ్జనం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల సమయంలోపే నిమజ్జన కార్యక్రమం చేపట్టాలన్నారు.

## ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులుగా శశిధర్ రెడ్డి



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** పుత్తూరు తాలూకా ఏపీఎన్జీవో కార్యవర్గ సమావేశం నందు ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేయడం జరిగింది ఈ సమావేశంలో పి శశిధర్ రెడ్డి అధ్యక్షుడిగా పుత్తూరు ఏపీఎన్జి జీవో కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, టీకె రాజీవ్‌ను కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడుగా త్యాగరాజులు, జాయింట్ సెక్రటరీగా మునికృష్ణను ఎన్నుకోవడం జరిగింది ఈ కోఆప్షన్‌కి అబ్జర్వర్‌గా ఏపీ ఎన్జీవో చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు టీఎన్ పురుషోత్తం రెడ్డి వ్యవహరించడం జరిగింది వీరిని చిత్తూరు జిల్లా ఎన్జి జీవో అధ్యక్షులు కెవి రాఘవులు, జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ముఖ్యఅతిథిగా హాజరై నూతన అధ్యక్ష కార్యదర్శులను అభినందించడం జరిగింది.

## మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ( ప్రతి నెల 3వ శనివారం) భాగంగా పారిశుధ్య కార్మికులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచి, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి మరియు డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్ పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ ఏపిఎం కిరణ్ ఏపిఎం కవిత పాల్గొన్నారు.

## సలాం ట్రస్ట్‌చే జడ్పీ స్కూల్ లైబ్రరీకి పుస్తకాలు



**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణానికి చెందిన సలాం ట్రస్ట్ సభ్యులు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల లైబ్రరీకి ప్రముఖ రచయితలు రచించిన పుస్తకాలను అందించారు. శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు 500 నోటుపుస్తకాలు కూడా అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ పుస్తక పఠనంతో జ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. హైస్కూల్ హెచ్ఎం భారతి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే మేధావులు రచించిన పలు గ్రంథాలు, చారిత్రాత్మక రచనలు, నోటు పుస్తకాలను అందించిన సలాం ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మొగల్ రఫీ, జయచంద్రా రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పుత్తూరు, మేజర్ న్యూస్:** విద్యార్థులు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెడ్మాస్టర్ ఉమా శంకర్ తెలిపారు. నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పరిసరాలు తరగతి గదులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ మాట్లాడుతూ మన పాఠశాల పరిసరాలే కాకుండా మన ఇంటి ఆవరణ మన గ్రామ వీధులు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్నచోట దోమలు దోమలు చేరి మనకు వ్యాధి కారకాలు అవుతాయన్నారు కావున మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అలాగే షుగర్ బోర్డులు ఏర్పాటు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయులు నాదముని సుమతి రామరాజు వి ఎల్ బాబు పద్మజ అనిత కే బాబు శైలజ పి ఈ టి ముని కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆగ్నేయ గణపతి ఆలయాన్ని నిర్మించండి

**– మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నవసంధి వినాయకులలో ఒకరైన ఆగ్నేయ వినాయకుడి ఆలయాన్ని రెండు నెలల క్రితం జీర్ణోద్ధారణకు పడగొట్టారు. కానీ నాటి నుండి ఆలయ పనులు మొదల పెట్టకపోగా నేడు మురికి కాలవవలె తయారైన దాన్ని చూడటం చాలా బాధాకరం అని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితికి నవసంధి వినాయకులలో ఒక్కరైన ఆగ్నేయ వినాయకుడికి ఈ వినాయక చవితి పూజలు నిర్వహించాలని కోరారు. ఆలయం వినాయక చవితి వస్తున్న సందర్భంగా కూడా సిద్ధం చేయలేకపోవడం బాధాకరం అని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నవ సంధి వినాయకులలో ఒకటైన ఆగ్నేయ గణపతి ఆలయ జీర్ణోద్ధారణ చేసి రెండు నెలలు క్రితం పడగొట్టారని, జీర్ణోద్ధారణ ఎప్పుడు చేపడుతారని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. వినాయక స్వామి పురాతన ఆలయం స్థలాన్ని పరిశీలించారు. దేవస్థానం బాధ్యతగా పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో మేము నిర్మిస్తామని తెలిపారు. గతంలో ఆలయం ఉన్న ప్రాంతం ప్రస్తుతం మురికి కాలువగా మారిందని ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పాలన రోజురోజుకు తీసికట్టుగా మారిందన్నారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు నిబంధనలకు పాతర వేస్తున్నారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సాధన మునస్వామి, బుల్లెట్ జయశ్యామ్, ఉత్తరాజి శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై 25న ఛలో కలెక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో నెలకొన్న విద్యా రంగం సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసనలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకా ర్యదర్శులు అక్బర్, రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎస్వీయూ ప్రకాశం భవన్ ఎదుట విద్యారంగ సమస్యలతో కూడిన



పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావొస్తున్న రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలు నేటికీ ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తోందన్నారు. కళాశాల యాజమాన్యం ఫీజులు కట్టాలని ఒత్తిడి చేసి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ హాస్టల్ సమస్యలను కూటమి ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని, ప్రశ్నించిన వారిపై కక్ష్య సాధింపు చర్యలకు దిగడం దారుణమన్నారు. ఆధ్యాత్మిక నగరంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం అన్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం అర్హులైన ప్రతి విద్యార్థికీ ఇస్తామన్న ప్రభుత్వం తూతూమంత్రంగా ఇచ్చి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. జీవో 77ను రద్దు చేసి తక్షణం అందరికీ ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనిర్సిటీల కోర్డినేటర్ అశోక్, ఎస్వీయూ కార్యదర్శి వినోద్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపేట అభివృద్ధికి 40 అడుగుల రోడ్డు విస్తరణకు దుకాణదారులు మద్దతు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని కొత్తపేట అభివృద్ధికి 40 అడుగుల రోడ్డు విస్తరణకు అభ్యంతరం లేదని దుకాణదారులు స్పష్టం చేసినట్లు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్ పేర్కొన్నారు. కుప్పం పట్టణంలోని కొత్తపేట అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు పేర్కొన్నారు. కొత్తపేట రోడ్డు వెడల్పు కోసం దుకాణాదారులతో కొత్తపేటలోని పెద్దపల్లి గంగమ్మ దేవస్థానంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సహకరించాలని కోరారు. నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. 40 అడుగుల రోడ్డు విస్తరణకు అభ్యంతరం లేదని దుకాణదారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. తిరుమగల్, అమర్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, కృష్ణ, హరినాథ్ గౌడ్, సుకుమార్, పాల్గొన్నారు.

## డైట్‌లో మూడవ విడత కౌన్సిలింగ్

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** జిల్లా విద్యా శిక్షణ సంస్థలో మూడో విడత కౌన్సిలింగ్ సంబంధించి ఈనెల 20 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్, 25 నుంచి 27 వరకు డౌన్లోడ్, 27 నుంచి 31 వరకు దరఖాస్తుల పరిశీలన, సెప్టెంబర్ 1 నుంచి తరగతులు ని ర్వహిస్తారని, డైట్ ప్రిన్సిపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు.

### పుత్తూరులో గంజాయి రవాణా ప్రయత్నం విఫలం : మహిళ అరెస్ట్

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరులో గంజాయి రవాణా ప్రయత్నాన్ని శనివారం పోలీసులు అడ్డుకున్నారు. సబ్‌ఇన్స్పెక్టర్ టి. ఓబయ్యకు లభించిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్‌ఓలు), పోలీసులు కలిసి, పుత్తూరు పట్టణం (ఫ్లై ఓవర్ బ్రిడ్జి) తిరుపతి రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీప బస్టాప్ వద్ద తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా మధ్యాహ్నం 4 గంటల సమయంలో నగరి మండలంలోని ఓజీ కుప్పం గ్రామం జగనన్న కాలనీకి చెందిన పి. లింగేశ్వరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో, ఆమె ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి 11 కిలోల ఎండిన గంజాయిని తీసకొస్తుండగా ఆమెను పట్టుకున్నారు. గంజాయి స్వాధీనం చేసుకుని ఆమెను రిమాండ్‌కు తరలించారు.

## కిషోరి బాలికలకు అవగాహన సదస్సు



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరు మండలం పరిధిలోని ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ చవటపాలెం ప్రభుత్వ హైస్కూల్ నందు శనివారం కిషోరి బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన మరియు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్., సిడిపిఓ ఎస్‌కె మహబూబి, ఐ.సి.డి.ఎస్.సూపర్వైజర్ స్వరూపరాణి, హైస్కూల్ హెడ్ మాస్టర్ కుమార్, టీచర్ భారతి, అంగన్వాడీ టీచర్స్ ఎం.యశోద, టి.దేవసేనమ్మ, ఎస్.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## టెంపో ఢీ కొని ఆవు – దూడ మృతి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం బసవరాజుకండ్రిగ సమీపంలో శనివారం టెంపో ఢీ కొని ఆవు దూడ మృతి చెందాయి. స్థానికుల కథనం మేరకు బసవ రాజుకండ్రిగ గ్రామంలోని శేఖర్ కు చెందిన ఆవు, దూడలు రహదారి పక్కన గడ్డి మేస్తుండగా తమిళనాడు నుండి కోళ్ళను తరలించే టెంపో పుంగనూరు వైపు నుండి వస్తూ ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆవు, దూడ అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.1.50 లక్షలు నష్టపోయినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పోలీసులకు పిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.



# తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలి

**ప్రతి ఒక్కరూ బాధ్యత గా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి దామినేడులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్ని తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం స్థానిక తిరుపతి రూరల్, తిరుచానూరు పంచాయతీ దామినేడు లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్ని తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి నెల ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్లాస్టిక్ నిర్మూలన, డ్రైనేజీ క్లీనింగ్ వంటి ప్రత్యేక థీమ్ లతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, వారి పిలుపు మేరకు శనివారం దామినేడు లో స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకమైనటువంటి దీంతో జిల్లా వ్యాప్తంగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను అన్ని పంచాయతీలు, వార్డులలో కూడా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో చెత్త అన్నది పెద్ద సమస్యగా మారిపోయిందని, ప్రజలు అవగాహన కలిగి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటిలోని కిచెన్ రూమ్ లోనే చెత్త, ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ను వేరుగా చేర్చి మున్సిపాలిటీ వాళ్ళకి అందజేయాలని తెలిపారు. మీ పరిసరాల్లోని చెత్తనంతా ఒకే చోట వేయడం వలన పెద్ద మొత్తంలో చెత్త పేరుకుపోయి చుట్టుపక్కల ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు తలెత్తడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఇల్లే కాకుండా తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అవగాహన రావాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ లు, బాటిళ్లు వంటి వేస్టేజ్ వలన డ్రైనేజ్ మూసుకుపోవడం నీరు పోలేని పరిస్థితి అవుతుందని దోమలు కూడా విపరీతంగా పెరిగిపోతాయని అన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా చెత్తను వేరు చేసుకుని చుట్టుపక్కల కూడా చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని అప్పుడే ఊరు కూడా బాగుంటుందని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారిని మాట్లాడుతూ.. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాల్లో నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల ప్రత్యేకమైన థీమ్ తో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతము వర్షాకాలం కావడం వలన ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు త్రాగునీరు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు పంచాయతీ ప్రజలకు క్లోరినేషన్ కల్పిన నీరుని సరఫరా చేస్తున్నామని తెలిపారు. పైప్ లైన్ లీకేజీ, మురికి నీరు మంచినీళ్లు కలవడం వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. తమ ఇంటి దగ్గరే ఉండే నీటి తొట్టెలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం కావడం వలన ప్రతి ఒక్కరు కూడా వ్యాధుల బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు దామినేడు గ్రామంలోనీ మురుగు నీటి కాలువలను, నీటి తొట్టెలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎప్పటికప్పుడు నీటి తొట్టెలను, కాలువలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతర%శీ% పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చెత్త తీసుకొని సరుకులు ఇచ్చే స్వచ్ఛ రథం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దామనేడు లోని ప్రజలు వారు కలెక్ట్ చేసిన చెత్తను స్వచ్ఛ రథంకు ఇవ్వడం జరిగింది ఆ చెత్తను కేజీ ప్రకారం తీసుకొని వారికి కావాల్సిన నిత్యాసర సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ వర్మీ కంపోస్ట్ ఎరువును గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ మనీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథ జీవన ప్రమాణాల వృద్ధి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** నేటి ఆధునిక సమాజంలో శాస్త్రీయ దృక్పథ ఆలోచనలతోనే జీవన ప్రమాణాలు అభివృద్ధిలో సాగుతాయని ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ అంతరిక్ష ఇస్రో దినోత్సవాన్ని శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రాచీన విజ్ఞానంతో అనంతమైన అవకాశాలు, సుస్థిర భవితకు అంతరీక్ష ఆవిష్కరణలు" అనే అంశం భారతదేశం పూర్వం నుంచి అంతరీక్ష ప్రయోగ శాస్త్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచ దేశాల కీర్తించే స్థాయిలో అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, అదే స్ఫూర్తితో విద్యార్థులు అంతరీక్షయానంపై అవగాహన ఆసక్తి పెంచుకుంటూ ప్రగతిపథంలో దేశాన్ని ముందుకు నడిపించాలని కోరారు. ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డా.జి.ఎస్.హరీష్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, వై.ఎస్. నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు నుండి బయట పడి ఆధునిక విజ్ఞానం వైపు నడవాలని, భారతీయ యువత సాంకేతిక పరిశోధనల మేటి విజ్ఞానంతో విశ్వమందు సాటిలేని మేటి దేశంగా నిలపాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిభ పరీక్షలలో విజేతలుగా నిలిచిన ఎన్.సూర్య జయంత్, ఎమ్. హర్ష శ్రీరామ్, టి.దేవేంద్ర, ఎ.సంప్రీత్ రాజ శేఖర్ గౌడ్, పి. హర్షవర్ధన్, కె.గిరీష్, ఎల్. బాలాజీ, పి. శశాంక్, ఎస్.విజయ కుమార్ రెడ్డి బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ చైర్మన్, అడ్వకేట్, పురుషోత్తం రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి, ఎస్. రెడ్డెప్ప, పి. ప్రభాకర్, ఎన్.రవీంద్ర, పౌర శాస్త్ర అధ్యాపకుడు, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి పాల్గొన్నారు.

## చిత్తూరులో డ్రంక్ అండ్ డ్రైవ్ పై భారీ జరిమానాలు

### ట్రాఫిక్ సిఐ లక్ష్మీనారాయణ

**చిత్తూరుక్రైమ్, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పోలీసు విభాగం కఠినంగా వ్యవహరించింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందిని పోలీసులు పట్టుకుని కోర్టులో ప్రవేశపెట్టారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో, ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ బృందం వాహన తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన 21 మందిని అదుపులోకి తీసుకున్నారు.వీరిని శనివారం ఉదయం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా, జడ్జి కుమారి ఉమాదేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.2,10,000 జరిమానా విధించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే ఇలాంటి భారీ జరిమానాలు తప్పవని ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ హెచ్చరించారు.మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది డ్రైవర్ ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు అని ఆయన గుర్తు చేశారు. మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, రెండవసారి అయితే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష విధించవచ్చని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిఐ విజ్ఞప్తి చేశారు.



## డ్రోన్‌తో పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

**ఐదు మంది పేకాట్ రాయుళ్లుతో పాటు 4,130 రూపాయలు నగదు స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్**

**దొరవారిసత్రం మేజర్ న్యూస్-** తిరుపతి జిల్లా ఎస్పీ మరియు నాయుడుపేట డిఎస్పీ ఆదేశాల మేరకు నాయుడుపేట రూరల్ సీఐ ఆధ్వర్యంలో దొరవారి సత్రం మండలంలో సురపు అగ్రహారం గ్రామం ఫారెస్ట్ ఏరియాలో డ్రోన్ కెమెరా సహాయం తో పేకాట ఆడుతున్న ఐదుగురు ముద్దాయిలను అదుపులో తీసుకొని వారు వద్ద నుంచి 4130/- నగదు సీజ్ చేయడం జరిగిందనీ దొరవారి సత్రం మండలం లో జూదాలు నిషేధిత మత్తు పదార్థాల వాడకం రవాణా వినియోగం తో పాటు నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యవహారాల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి దొరవారి సత్రం మండలం ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్సనల్ ఉన్నట్లు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా చేతులు శుభ్రత, పొడి బట్టల వినియోగం, పరిసరాల పరిశుభ్రత, రుతు కాలం ఆహారపు అలవాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రిన్సిపాల్ వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంగళ గౌరీ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## చిత్తూరులో 17 మందికి జరిమానా: టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య



**చిత్తూరుక్రైమ్, మేజర్ న్యూస్ :** చిత్తూరు నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ప్రత్యేక డ్రైవ్‌లో పలువురు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు, ఓపెన్ డ్రింక్ కేసులో పట్టుబడ్డవారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కోర్టుకు తరలించగా, జడ్జి వారికి భారీగా జరిమానాలు విధించారు.సీఐ నెట్టికంటయ్య వివరాలు వెల్లడిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.30 వేల జరిమానా విధించారని చెప్పారు. అలాగే ఓపెన్ డ్రింక్ కేసులో 14 మందిపై చర్యలు తీసుకొని, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున రూ.14 వేల జరిమానా విధించారని తెలిపారు. మొత్తంగా 17 మందికి కలిపి రూ.44 వేల రూపాయల జరిమానా విధించినట్లు వివరించారు.ఈ సందర్భంగా సీఐ నెట్టికంటయ్య మాట్లాడుతూ...., మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే చట్టపరమైన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం పోలీసులు ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నారని పేర్కొన్నారు. పోలీసుల కఠిన చర్యలతో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిలో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## పురవీధుల్లో ఊరేగిన కానగల అమ్మవారు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బోడి బాపనగుంట సమీపంలో వెలసిన కానగల అమ్మ ఆలయంలో తిరునాళ్లు పురస్కరించుకొని. ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం మరియు రాత్రి హరికథా కాలక్షేపని నిర్వహించారు. రాత్రి అమ్మవారు పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు ఆలయం చుట్టూ విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీధి పడమట వీధి యాదవ కులస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పసుపులేటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పెళ్లి మండపం వద్ద పద్మభూషణ్ డా. కొణిదెల చిరంజీవి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చుతూ ఘనంగా నిర్వహించబడ్డాయి. మెగా అభిమానులు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను మరింత వైభవంగా మార్చారు. చిరంజీవి సామాజిక సేవలను స్మరించుకుంటూ పలువురు అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు. పసుపులేటి నవీన్ కుమార్ మాట్లాడుతూ చిరంజీవి దేశవ్యాప్తంగా చేసిన అనేక సేవా కార్యక్రమాలు, ముఖ్యంగా రక్తదానం, నేత్రదానం, ఆక్సిజన్ సిలిండర్ల పంపిణీ వంటి కార్యకలాపాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇటువంటి మహానుభావుని జన్మదినాన్ని జ్ఞాపకార్థంగా జరుపుకోవడం గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మెగా అభిమానులు కొట్టేసాయి కుమార్, సాయికుమార్, పసుపులేటి పార్థసారథి, శ్రీకాళహస్తి చిరంజీవి, వేణుగోపాల్, గరికపాటి చంద్ర, మురళి,సాగి సతీష్,జాజాల ముని, అనిల్ కుమార్, నరేష్,రమణగారి అనిల్ కుమార్, మహేష్ యాదవ్, గణేష్, మణికంఠ, ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా చిరంజీవి జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్:** సినీ నటులు పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి గాలి గోపురం వద్ద జనసేన నాయకులు మధ్య కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో మైనం పాటి చలపతి కొత్వాల మల్లికార్జున్ వడ్డేపల్లి సురేష్ చిరంజీవి పాల్గొన్నారు

## ఆర్‌పిఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మధుసూదన్ రాయల్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని మధుసూదన్ రాయల్ నివాస గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆర్ పి ఎఫ్ సమావేశంలో ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపకులు రెడ్డి శేఖర్ రాయల్ పాల్గొని ఆర్ పి ఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా మధుసూదన్ రాయల్, రాయల సీమ లీగల్ అడ్వైజర్‌గా మనోహర్‌ను నియమిస్తున్నట్లు నియామక పత్రాలను వారికి అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ హేమంత్ రాయల్, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవ రాయల్ ,నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు విద్యసామాగ్రి వితరణ



**యాదమరి, మేజర్‌న్యూస్:** పెడకంటి గ్రామస్తులైన రూప,ప్రేమ్ దంపతులు సుమారు5వేల రూపాయలు గల విద్యాసామాగ్రిని(రైటింగ్ ప్యాట్స్,పెన్నులు, పెన్సిల్స్, ఇంగ్లీ కాపీ రైటింగ్ పుస్తకాలు పెరుమాళ్ళపెంట మోడల్ ప్రైమరీ స్కూల్ 35మంది విద్యార్థులకు అందజేసినట్లు హెచ్.యం. రమేష్ తెలియజేసినారు. కార్యక్రమంలో భాగం రఘునాథ రెడ్డి భోజనంలో భాగంగా విద్యార్థులకు స్వీట్స్అంద జేసినారు. దాతలు మాట్లాడుతూ విద్యా ర్థులు చిన్నతం నుంచి క్రమ శిక్షణతో ఉంటే మంచి పౌరులుగా తయారయ్యే అవకాశం ఉంటుందన్నారు. రూప,ప్రేమ్ దంపతులను హెచ్.యం. రమేష్ ,ఉపాధ్యయులు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో టీచర్స్ మోహన్ కుమార్, నాగరాజశెట్టి, మూర్తి, విద్యాకమీటి సభ్యులు,అంగన్వాడి సిబ్బంది ధనలక్ష్మి, నీరజ, మలేశ్వరి, వసంత విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**శాంతిపురం, మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర వర్షాకాల పరిశుభ్రతలో భాగంగా శనివారం పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతి,కెనమాకుల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏ.వి. జయరాం ఆధ్వర్యంలో చేపట్టారు. శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆగస్టు నెలను వర్షాకాల పరిశుభ్రతగా ప్రభుత్వం నిర్ణయించింది.వర్షాకాలంలో వరదలు,నీటి నిల్వలు మరియు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడం థీమ్ మాన్ సూన్ హైజిన్ ముఖ్య ఉద్దేశమని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ప్రజలు తమ యొక్క తడి పొడి చెత్తను వేరువేరుగా గ్రామ పంచాయతీ సిబ్బందికే అందించాలని, రోడ్లలలో గాని, కాలువలోని గాని,చెత్త వేయరాదని, ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి పెను ముప్పు వుందని,వాటి వలన మానవ మనుగడకే హాని అని,కావున ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,మునుపటి లాగా గుడ్డతో తయారు చేసిన సంచులను వాడాలని కెనమాకులపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వాతి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, రాధాకృష్ణ,ఈడుగ రమేష్, రాజారెడ్డి, శివ, కేదార్నాథ్ నాయుడు,కెనమాకులపల్లి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా సహస్ర కలశాభిషేకం, హనుమంత వాహనసేవ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీకోదండ రామాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా సహస్ర కలశాభిషేకం, హనుమంతవాహనసేవ వైభవంగా జరిగాయి. వైఖానస ఆగమం ప్రకారం వైష్ణవాలయాల్లో పౌర్ణమి, అమా వాస్య, శుక్ల ఏకాదశి, కృష్ణ ఏకాదశి, శ్రవణం, పునర్వసు నక్షత్రాలకు చాలా విశిష్టత ఉంటుంది. అమావాస్య నాడైన శనివారం ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ సహస్ర కలశాభిషేకం సేవవైభవంగా నిర్వహించారు. రూ.500 చెల్లించి పాల్గొన్న గృహస్తులకు (ఇద్దరు) ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ బహుమానంగా అందజేశారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హనుమంత వాహనసేవ వేడుకగా జరుగ నుంది. సర్వాలంకార భూషితులైన శ్రీకోదండరామ స్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడవీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. రామభక్తుడైన హనుమంత వాహనసేవను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.






## క్యాన్సర్ నియంత్రణపై జిల్లాలోని వైద్యాధికారులకు శిక్షణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ నియంత్రణపై జిల్లా లోని వైద్య అధికారులకు 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలోతిరుపతి, శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్‌లో శనివారం ఈ రీ-ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. జి. రవి ప్రభు, డా. బాలకృష్ణ నాయిక్, సూపరింటెండెంట్ డా.రాధా, సూపరింటెండెంట్ డా. జి ప్రమీలాదేవి కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సునిత శ్రీగిరి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించడం వలన జీవనకాలం పెరిగి జీవన నాణ్యత మెరుగవుతుంది. క్యాన్సర్ స్క్రీనింగ్ ఒక ఐచ్ఛికం కాదు, ఇది ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. ప్రధానంగా క్యాన్సర్ స్క్రీనింగ్, 4.0 ప్రోటోకాల్ అమలు, వైద్య అధికారుల భూమిక వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ శిక్షణ ద్వారా వైద్య అధికారులలో ప్రజారోగ్య అవగాహన పెంపు సమర్థవంతమైన సేవలందించడంలో మరింత బలోపేతం అవుతుందని నిర్వాహకులు తెలిపారు.?ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ ఆధ్వర్యంలో, నోడల్ అధికారులు డా. టి.శివకళ, గురు విజయ్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. రెడ్డి ప్రసాద్, జితేంద్ర సమన్వయంతో, ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ సభ్యుల సహకారంతో నిర్వహించారు.

## ఘనంగా ప్రకాశం పంతులు జయంతి

**చిత్తూరు(అర్బన్), మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. సీఐ మహేశ్వర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను స్మరించుకుంటూ సీఐ మాట్లాడుతూ ప్రకాశం పంతులు నిజాయితీ, త్యాగం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర అపూర్వమని, బొమ్మలగూడలో నిర్భయంగా ఛాతీ చూపి బ్రిటిష్ బుల్లెట్లను ఎదుర్కొన్న సందర్భాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య బలపాటుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ పదవులను కంటే ప్రజాసేవను ప్రధానంగా భావించిన మహనీ యులలో పంతులు ఒకరని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొని పూలదండలు సమర్పించి నివాళులర్పించారు. పంతులు ఆత్మీయ త్యాగస్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా కృషి చేసే వారిని సమాజం ఎప్పటికీ స్మరిస్తుందని వారు గుర్తు చేశారు.



## వినాయక విగ్రహాలు కమిటీలు చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలొ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయు కమిటీ మెంబర్లు అందరితొ శ్రీకాళహస్తి ఒకటవ పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి, వారు పాటించవలసిన నియమ నిబంధనలు గురించి శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుటకు పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు. పట్టణంలో డీజే లు. రికార్డింగ్ డాన్సులు, బలవంతపు వసూళ్లు ముందస్తు అనుమతి లేకుండా విగ్రహాలను ఉంచడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించడం జరిగింది. ఈ సమావేశనకు వినాయక విగ్రహాలు 150 మంది కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డి.ఎస్.పి కె.నరసింహమూర్తి, శ్రీకాళహస్తి పట్టణం ఒకటవ సిఐడి గోపి, రెండవ పట్టణం సీఐ నాగార్జున రెడ్డి, బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య, శ్రీకాళహస్తి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు. పోలీస్ సిబ్బంది. పాల్గొనడం జరిగంది,



## మెగా డీఎస్సీ ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎస్జీటీ ఉపాధ్యాయుడు



**శాంతిపురం, మేజర్ న్యూస్** శుక్రవారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ ఫలితాలలో శాంతిపురం మండలం కొండతిమ్మన పల్లి గ్రామానికి చెందిన ఎం.సురేష్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ సోషియల్ విభాగంలో చిత్తూరు జిల్లా మొదటి ర్యాంకు పొందాడు.ఈ విభాగం నందు 86.688 మార్కులు సాధించడం జరిగింది.ప్రస్తుతం ఈయన 2014లో నిర్వహించిన డీఎస్సీలో ఎస్జిటి విభాగంలో జిల్లాలో మొదటి ర్యాంకు వచ్చింది ఉద్యోగం పొంది మండల పరిధిలోని సోమాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా మెగా డీఎస్సీలో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించినందుకు ఆయనను పలువురు అభినందించారు.

## మెగా డీఎస్సీలో దేవరాజులు 10వ ర్యాంక్



**యాదమరి, మేజర్ న్యూస్** మెగా డిఎస్సి 2025 విడుదలైన ఫలితాల్లో ఓ సామాన్య రైతు కుటుంబం యదమరి మండలం ఓటివారి పల్లి పంచాయతీ కే గొల్లపల్లి గ్రామం చెందిన జి శాంతమ్మ సుబ్బయ్య మందడి కుమారుడు జి దేవరాజులు మెగా డీఎస్సీ పరీక్షల్లో స్కూల్ అసిస్టెంట్ గణితంలో జి 81.19 మార్కులతో చిత్తూరు జిల్లాలో 10వ ర్యాంకు సాధించాడు. ఇతను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు కే గొల్లపల్లి కసిరాళ్ల నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ఇంటర్మీడియట్ యాదమరి వరదరాజుల స్వామి జూనియర్ కళాశాలలో చదివాడు డిగ్రీ విజ్ఞానసుధ డిగ్రీ కాలేజ్ నందు బిఈడి విసిఆర్ కాలేజ్ నందు చదివాడు. డీఎస్సీ నందు పదవి ర్యాంకు రావడంతో అతని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## డీఎస్సీ రాష్ట్రస్థాయిలో నారాయణ విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** గాంధీ రోడ్డులోని నారాయణ డీఎస్సీ కోచింగ్ సెంటర్ లోని వందలాది మంది విద్యార్థులుడీఎస్సీ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించినట్లు డైరెక్టర్ నారాయణ తెలిపారు. ఈ మేరకు విడుదలైన డీఎస్సీ ఫలితాలలో నారాయణ విద్యార్థులు 90 శాతం మంది అత్యధిక మార్కులు సాధించి ఉద్యోగాలు కైవసం చేసుకున్నారన్నారు. ఎస్ జి టి విభాగంలో 94.6 మార్కులతో జిల్లాలో మొదటి ర్యాంకు రాష్ట్రంలో మూడవ ర్యాంకును ఎం ఉషారాణి సాధించారు. మాథ్స్ విభాగంలో సురేఖ 98.90 మార్కులతో జిల్లాలో మొదటి ర్యాంకు రాష్ట్రంలో ఐదో ర్యాంకు సాధించారన్నారు. బయాలజీ విభాగంలో వి కళ్యాణి 83 మార్కులతో జిల్లాలో 3:00కు సాధించారు. వీరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా 1000 మందికి పైగా విద్యార్థులు డీఎస్సీ ఫలితాలలో ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంతటి విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జయతీర్థుల జీవితం కృతులుపై సదస్సు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ద్వైతవేదాంత విభాగం కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన ఆదర్శ సంశోధన సంస్థ పూర్ణప్రజ్ఞ సంశోధన మందిరం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీజయతీర్థుల జీవితం కృతులు" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బెంగళూరులోని సంశోధన మందిరం లో ఘనంగా ప్రారంభించారు. ద్వైతవేదాంత విభాగ రజతమహోత్సవ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉడుపి పేజావర మఠాధీశులు, పరమపూజ్య శ్రీశ్రీవిశ్వప్రసన్నతీర్థులు అధ్యక్షత వహించి అంతర్జాతీయ సదస్సును ప్రారంభించి అనేక ద్వైతవేదాంత గ్రంథాలను లోకార్పణ చేశారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని, శ్రీజయతీర్థుల చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. అలాగే ద్వైతవేదాంత విభాగపు మాజీ అధ్యక్షులు ఆచార్య మాళిగి రామాచార్యులు, ఆచార్య నరసింహాచార్య పురోహితులను సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య శ్రీనివాస వరఖేడీ శ్రీవిశ్వేశతీర్థ శాస్త్ర సముత్కర్ష యోజన ను ప్రారంభించి, విశ్వవిద్యాలయాలు ప్రాచీన గురుకుల పద్ధతి వైపు పయనించాలి, ఆ దిశగా కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. విశిష్టాద్వైతవేదాంత విభాగాధ్యక్షులు ఆచార్య కా.ఈ. దేవనాథన్ అతిథిగా పాల్గొన్నారు. మహామహోపాధ్యాయ ఆచార్య ఎ. హరిదాస్ భట్ కుంచికా భాషణం చేసి జయతీర్థుల టీకాగ్రంథాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వేదాంతం విష్ణుభట్టాచార్యులు, జయతీర్థులు ద్వైతవేదాంత ప్రాముఖ్యతను తెలియజేశారు.



## మెగా డీఎస్సీలో శ్రీప్రజ్ఞ విజయభేరి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన మెగా డీఎస్సీ ఫలితాలలో తిరుపతిలోని శ్రీప్రజ్ఞ స్టడీ సర్కిల్ విద్యార్థులు స్టేట్ ట్యాంకులతో పాటు జిల్లా ర్యాంకులు సాధించి విజయభేరి మోగించాలని సంస్థ డైరెక్టర్ సి.మల్లీశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాలలో తమ సంస్థకు చెందిన ఎం సతీష్ కుమార్ రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకుతో జిల్లాలో మొదట ర్యాంకు సాధించారని, ఎన్ కవిత జిల్లాలో మూడో ర్యాంకు, ధర్మ జిల్లాస్థాయి ఎస్సీ మ్యాథ్స్ లో 7వ ర్యాంకు, యోగేంద్ర జిల్లా ఎస్ఎస్ సోషల్ లో 8వ ర్యాంకు రవీంద్ర ఎస్సీ ఫిజిక్స్ లో జిల్లా 9వ ర్యాంకు నేత్ర ఎస్ జి టి జిల్లా పదవ ర్యాంకు, బీసీ మహిళా విభాగంలో ఫస్ట్ ట్యాంక్ తో పాటు రాధారాణి పీజీటీ ప్రిన్సిపల్ స్టేట్ బ్యాంకు సాధించడం అభినందనీయమని తెలిపారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆఫ్లైన్ ఆన్లైన్ కోచింగ్ లో వేయికన్నా ఎక్కువ ఉద్యోగాలు తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ అభినందించారు. ఈ సమావేశంలో ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ కే హరిబాబు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలకు చెంచురాజు కంప్యూటర్ వితరణ

**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** విజయపురం మండలం శ్రీహరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి వరదరాజు చెంచురాజు కంప్యూటర్ ను వితరణ గా శనివారం ప్రధానోపాధ్యాయులు వెంకమరాజుకు అందచేశారు. ప్రధానోపాధ్యా యులు వెంకమరాజు మాట్లాడుతూ దాతల సాయం ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధి కి సహకరించడం అభినందనీ యమని దాత చెంచురాజు సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. దాత చెంచురా జు మాట్లాడుతూ విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కి కంప్యూటర్ దోహద్‌పడుతుందని అందుకే పాఠశాలకు విరాళం గా కంప్యూటర్ అందచేశామని పేర్కొన్నారు. దాత చెంచురాజు ను పేరెంట్స్ కమిటి సభ్యులు సత్కరించారు. ఎస్ ఏం సి చైర్మన్ చిన్నపాపయ్య, ఉపాధ్యాయులు సూరలక్ష్మి, సురేష్, గ్రామస్తులు జయదేవరాజు, ఎరుకలయ్య, సురేష్, జయరామరాజు, నరేష్, గజేంద్రవర్మ, రమేష్ పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర




**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీరు నిలవ లేకుండా చూడాలని డాక్టర్ మన్యం నరసింహులు కోరారు. ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సహకారం తో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నెలలో వర్షాకాలం ఆరోగ్య పరిరక్షణ అనే ముఖ్యాంశాన్ని తీసుకొని కార్యక్రమాలు చేయాలని ఆదేశించింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ మన ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది, అనేక వ్యాధులకు కారణం అవుతాయని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. వర్షాకాలంలో కలరా, డయేరియా, జలుబు, దగ్గు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులు ఎక్కువగా వస్తాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు నీరు నిల్వ లేకుండా కాలువలు తీసి పేరుకుపోయిన పూడికను, చెత్తను తొలగించారు. అలాగే పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే. శ్రీనివాసులు, వి. బాబురావు, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎం. షర్మిల, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ . గంగయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కి 10 సెంట్లు భూమిని మంజూరు చేసిన ఆర్డిఓ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటికి సంబంధించి డంపింగ్ యార్డ్ కోసం సూళ్లూరుపేట మండల కేంద్రంలోని కొన్నంభట్టు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబరు 131 లో ఉన్న 10 సెంట్లు భూమి కోసం సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె చిన్నయ్య స్థానిక రెవిన్యూ అధికారికి అర్జీ సమర్పించారు. ఇందులో భాగంగా శనివారం రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి అధికారికంగా డంపింగ్ యార్డ్ కి 10 సెంట్లు భూమిని మంజూరు చేస్తూ పొజిషన్ సర్టిఫికేట్ ను మున్సిపల్ కమీషనర్ కి అందజేయడం జరిగింది : వీరితో పాటుగా సూళ్లూరుపేట తహాసిల్దార్ పెల్లూరు గోపి నా ద్ రెడ్డి 'యం పిడిఓ మురళి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

